


# మనం

చిత్తూరు | తిరుపతి | శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

4 పేజీలు

సోమవారం 30, సెప్టెంబరు 2024








## పవన్ కళ్యాణ్ పర్యటనను విజయవంతం చేద్దాం

**ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు**

**పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్షకు మద్దుతు ఇవ్వండిః ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు**

తిరుపతి: జనసేన అధినేత, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ తిరుపతి పర్యటనను విజయవంతం చేయాలని జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా కమిటీ నిర్ణయించింది. డిప్యూటీ సిఎంగా తొలిసారి తిరుపతికి వస్తున్నందున అక్టోబర్ 3వ తేది జరిగే వారాహి బహిరంగ సభను ఎన్నికల ప్రచార సభను మించి విజయవంతం చేయాలని జనసేన తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం జరిగిన ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన కమిటీ సమావేశం స్థానిక హెూటల్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅథిగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు హాజరైయ్యారు. గత ప్రభుత్వ హయాంలో ప్రపంచవ్యాప్తంగా హిందువులకు ఆరాధ్య దైవమైన శ్రీవేంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదాల్లో వాడే నెయ్యిని జంతుకొవ్వు, పంది కొవ్వు, చేపల నూనె కలగలిపి అపచారం చేసిందని ఆయన ఆరోపించారు. గత ప్రభుత్వ పాలనలో శ్రీవారికి జరిగిన అపచారాన్ని మన్నించాలని ప్రాయశ్చిత్త దీక్షను పవన్ కళ్యాణ్ చేపట్టారని ఆయన తెలిపారు. తిరుమలలో ప్రాయశ్చిత్త దీక్ష విరమించేందుకు అక్టోబర్ 1వ తేది సాయంత్రం తిరుపతికి వపన్ కళ్యాణ్ వస్తున్నట్లు ఆయన చెప్పారు. 1వ తేది సాయంత్రం 3గంటలకు రేణిగుంట విమానాశ్రయంకు పవన్ కళ్యాణ్ చేరుకుని 4గంటలకు అలిపిరి పాదాల మండపం చేరుకుని పూజలు నిర్వహించిన తరువాత నడక మార్గాన తిరుమలకు చేరుకుంటార ఆయన వివరించారు. రెండవ తేది ఉదయం శ్రీవారిని పదిగంటలకు దర్శించుకోనున్నారు. దర్శనం అనంతరం మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కాంప్లెక్స్ ను పవన్ కళ్యాణ్ పరిశీలించనున్నట్లు ఆయన చెపపారు. మూడవ తేది సాయంత్రం 3గంటలకు వారాహి బహిరంగ సభకు తిరుమల నుంచి బయలుదేరి సభాస్థలికి చేరికుంటారని ఆయన చెప్పారు. ఈ సభను విజయవంతం చేసేందుకు జనసైనికులు, వీరమహిళలు, పవన్ కళ్యాణ్ అభిమానులు ప్రతి ఒక్కరూ హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, రాయలసీమ జనసేన కో కన్వినర్ రాందాస్ చౌదిరి తదితరులు పాల్గొన్నారు.

**ప్రాయశ్చిత దీక్షకు మద్దుతుగా కార్యక్రమాలు**

పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష విరమణకు ముందు పలు కార్యక్రమాలు నిర్వహించాలని జనసేన పార్టీ పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా అక్టోబర్ 30వ తేది రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో దీపాలు వెలిగించాలని,అక్టోబర్ 1 వ తేది ఓం నమో నారాయణాయ అనే మంత్రాన్ని ఆలయాలు, యోగ కేంద్రాల్లో నిర్వహించాలని పార్టీ కోరింది. కాగా అక్టోబర్ 2వ తేది నగర సంకీర్తన, 3వ తేది ఆలయాల్లో భజన కార్యక్రమాలు చేయాలని పిలుపు నిచ్చింది. ఈ కార్యక్రమాలను కూడా విజయంతం చేసి పవన్ కళ్యాణ్ ప్రాశ్చిత్త దీక్షకు మద్దుగా నిలవాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు.

## 1 న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ

**జిల్లాలో 2,66,342 మందికి సుమారు పెన్షన్ రూ.112.71 కోట్లు: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్**



తిరుపతిటౌన్, సెప్టెంబర్29: అక్టోబర్ నెల %చీ=% భరోసా పెన్షన్ లు సచివాలయ సిబ్బంది ద్వారా లబ్ధిదారుల ఇంటి వద్దనే పెన్షన్ ల పంపిణీ జిల్లాలో 2,66,342 మందికి సుమారు రూ.112.71 కోట్లు పంపిణీ చేయనున్నట్లు, అక్టోబర్ 1వ మరియు 3వ తేదీలలో మాత్రమే పంపిణీ చేయడం జరుగుతుందని తిరుపతి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వృద్ధాప్యం, వితంతు, చేనేత, కల్లుగీత కార్మికులు, ఒంటరి మహిళలకు, మత్స్యకారులకు, %ఎ×ఎ% వ్యాధి గ్రస్తులకు, చర్మకారులకు, హిజ్రాలకు మరియు డప్పు కళాకారులకు రూ.3,000/- ల నుండి రూ.4,000/- వరకు పెంచడమైనది. అలాగే వికలాంగుల పెన్షన్ లు రూ.3,000/- ల నుండి రూ.6,000/- వరకు పెంచడమైనది. %ణవీనూ% పెన్షన్ లు రూ.5,000/- ల నుండి రూ.10,000/- వరకు పెంచడమైనది. ఇందులో శాశ్వత వికలాంగులకు రూ.5,000/- ల నుండి రూ.15,000/- వరకు పెంచడమైనది. సదరు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను అక్టోబర్1 వ తేదీన ఉదయం.6 గం.ల నుండే లబ్దిదారుల ఇంటి వద్దకే వచ్చి సచివాలయం సిబ్బంది పంపిణి చేస్తారని, అక్టోబర్ 1న మరియు 3వ తేదీలలో మాత్రమే పంపిణి చేస్తారని తెలిపారు. కావున పెన్షన్ లబ్ధిదారులు అందరూ అక్టోబర్1 వ తేదీననే తమ ఇంటి వద్ద అందుబాటులో ఉండి పెన్షన్ తీసుకోవాలని , బయట గ్రామాలకు వెళ్ళినవారు కూడా 1 వ తేదీన గ్రామాలలో వుండి పెన్షన్ తీసుకొనవలెనని కోరారు. ఏదేని కారణం చేతనైన 1వ తేదీన తీసుకోలేని వారు 3 వ తేదీన తప్పక అందుబాటులో ఉండి పెన్షన్ తీసుకోవాలని కోరారు. పెన్షన్ లబ్దిదారులు ఎవ్వరు సచివాలయ కార్యాలయానికి పెన్షన్ కొరకు రావలసిన అవసరం లేదని తిరుపతి జిల్లా కలెక్టర్ తెలిపారు.



## శ్రీవారిని దర్శించుకున్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై.చంద్రచూడ్



తిరుమల,29సెప్టెంబర్,మనం న్యూస్: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై.చంద్రచూడ్ ఆదివారం ఉదయం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్దకుటుంబ సభ్యులతో కలిసి వచ్చిన జస్టిస్ డివై.చంద్రచూడ్ కు టిటిడి ఈవో శ్యామల రావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి స్వాగతం పలికారు.స్వామివారి దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో చీఫ్ జస్టిస్‌కు వేద పండితులు వేదాశీర్వచనం అందించారు. అనంతరం టీటీడీ ఈవో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సివిఎస్వో శ్రీధర్, డెప్యూటీ ఈవోలు లోకనాథం, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### తిరుపతిలో అంతర్జాతీయ స్థాయిలో వ్యాపారాలు

5లో





## అబ్దుల్ అజీజ్ ను కలసి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి

నెల్లూరు, మనం న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ గా నియమితులైన సందర్భంగా, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ని నెల్లూరు హరనాధ పురం లోని వారి నివాసంలో కలసి అభినందనలు తెలియచేసిన నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి,రాష్ట్ర టిడిపి ముదిరాజు సాధికార సమితి కన్వీనర్ పి ఎల్ రావు. నెల్లూరు పార్లమెంట్ తెలుగు మహిళ అధ్యక్షురాలు శ్రీమతి పనబాక భూలక్ష్మి,నెల్లూరు పార్లమెంట్ ఐ టిడిపి కన్వీనర్ ఏస్ కే రసూల్,గంగరాజు పి వెంగయ్య, తిరుపతి రాజు, నారా శ్రీనివాసులు నాయుడు,కృష్ణ యాదవ్ మొహమ్మద్,వహీద్ ఉప్పు భాస్కర్, సాబీర్ భాష, అజారుద్దీన్ తదితరులు ఉన్నారు.

## అబ్దుల్ అజీజ్ ను కలిసిన కాకర్ల సురేష్



నెల్లూరు,మనం న్యూస్ :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ గా నియమితులైన సందర్భంగా నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ను హారనాథపురం లోని వారి నివాసంలో ఆదివారం ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ మర్యాపూర్వకంగా కలిశారు.



### ఎమ్మెల్యే కోటంరెడ్డి సమక్షంలో పలు వురు టిడిపిలో చేరిక

5లో

## టౌన్ ప్లానింగ్ పై అధికారుల పర్యవేక్షణ కరువు?



నెల్లూరు, మనం న్యూస్ (కార్పోరేషన్): నెల్లూరు నగరపాలక సంస్థలోని టౌన్ ప్లానింగ్ విభాగం పై ఉన్నతాధికారుల పర్యవేక్షణ కరువైందని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ విభాగంలో ఎంతమంది పనిచేస్తున్నారు. వారు ఎక్కడి నుంచి వచ్చారు డిప్టేషన్లు ఎంతమంది, డిప్టేషన్ లపై ఇతర ప్రాంతాలకు వెళ్లిన అధికారుల వివరాలు వాటిపై పరిశించే అధికారి లేరని పలువురు చర్చించుకుంటున్నారు. దీంతో ఈ విభాగంలో కొందరు ఆడిందట పాడింది పాటగా మారిందనే విమర్శలు వినొస్తున్నాయి. ఉన్నతాధికారులు ఈ విభాగంపై సమీక్షలు, క్షేత్రస్థాయిలో పరిశీలన లేకపోవడంతో నగరంలోని పలు ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు జోరు అందుకున్నాయని పలువురు అంటున్నారు. దీంతో నగరపాలక సంస్థ కు సంబంధించి రావాల్సిన రాబడి కి గండి కొడుతున్నట్లు పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్నిచోట్ల కొంతమంది వార్డు ప్లానింగ్ కార్యదర్శులు కీలకంగా మారి మొత్తం తామే అన్నట్లుగా వ్యవహరిస్తున్నట్లు పలు విమర్శలు వినొస్తున్నాయి. నగరంలోని మినీ బైపాస్, వేదయపాలెం, ఆచారి వీధి, శిఖరం వారి వీధి, చిన్న బజార్, మాగుంట లేఔట్, బీవీనగర్, శాంతి నగర్ పలు ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు ఉన్నప్పటికీ ఉన్నత అధికారులు కనీసం ఆ ప్రాంతానికి వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించకపోవడం పై పలు విమర్శలు వినొస్తున్నాయి. నగరపాలక సంస్థ కు రావాల్సిన కోట్ల రూపాయల రాబడి గండి పడుతుందని విమర్శలు వినొస్తున్నాయి. ఎవరైనా ఫిర్యాదు చేస్తే తప్ప స్వతహాగా ఆయా ప్రాంతాలకు వెళ్లి ఆయా భవన నిర్మాణానికి సంబంధించిన ప్లాన్లను ఉన్నతాధికారులు పరిశీలించడం లేదని విమర్శలు వినొస్తున్నాయి. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదులు చేస్తే నే అధికారులు ఆ ప్రాంతాలకు వెళ్లి పరిశీలించడం జరుగుతుందని విమర్శలు వినొస్తున్నాయి. టౌన్ ప్లానింగ్ విభాగంలో ఎవరికి వారే అన్నట్లుగా కొందరున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. ఇటీవల ఈ విభాగంలో సిటీ ప్లానర్ ను నియమించినప్పటికి అతను మొదటి రోజు తప్ప మిగతా రోజుల్లో ఇంతవరకు కనిపించకపోవడం విశేషం. ఆ అధికారి సెలవులో ఉన్నారో, లేక ఆధికారిని రాని కుండా ఎవరైనా ఆపేశారో తెలియని పరిస్థితి. ఇక్కడ సమాచారం తెలుసుకోవాలంటే కూడా చాలా కష్టతరమే అని పలువురు అంటున్నారు. నగరంలోని యాడ్ ఏజెన్సీలకు సంబంధించి కూడా నగరపాలక సంస్థకు ఎంత వస్తుందో వారు ఎంత చెల్లిస్తున్నారొ వాటిపై కూడా ఉన్నతాధికారులు సమీక్ష లేకపోవడంతో నగరంలో ఇష్టానుసారంగా ప్రకటన బోర్డులు ఉన్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. ఆయా ప్రకటనలకు సంబంధించి చెల్లిస్తున్న ఫీజు వివరాలు, వాటి కి సంబంధించిన నెంబర్ కూడా ఆ బోర్డులపై కనిపించకపోవడం గమనార్హం. నెల్లూరు టౌన్ ప్లానింగ్ విభాగం అంటే కొందరు అధికారులు హడలిపోతున్నారు. ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చేందుకు ఎవరు ఆసక్తి చూపడం లేదు. నెల్లూరు టౌన్ ప్లానింగ్ విభాగం పై పలు ఆరోపణలు ఉండడంతో కొత్తగా ఇక్కడికి వచ్చేందుకు ఎవరు ఆసక్తి చూపకపోవడం గమనార్హం . దీంతో కొంతమంది ఇక్కడున్న అధికారులకు అక్రమ నిర్మాణాలు కాసుల వర్షం కురిపిస్తున్నాయని విమర్శలు వినొస్తున్నాయి. అయితే ఇక్కడికి వచ్చిన వారు మాత్రం ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు ఆసక్తి చూపరని ప్రచారం కూడా ఉంది.ఇకనైనా ఉన్నత అధికారులు కీలకమైన టౌన్ ప్లానింగ్ విభాగం పై ప్రత్యేక దృష్టి పెట్టి నగరపాలక సంస్థ రాబడిని పెంచవలసిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అంటున్నారు.

## పాఠాలు బోధన పట్టించుకోరు...!?



**ఆదిపత్యం కోసం ఆరాటపడతారు..!?**

**ఆరూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల వింత పోరు..!?**

**ఉన్నతాధికారులు దృష్టి సారించాలని తల్లిదండ్రుల విన్నపం.**

చిట్టమూరు, సెప్టెంబర్ 29, మనం న్యూస్ : ఆ పాఠశాలలో కొందరు ఉపాధ్యాయులు పిల్లలకు పాఠాలు బోధన పట్టించుకోరట...!? పాఠశాల పరిపాలనలో ఆదిపత్యం కోసం పాకులాడతారట...!? ఆదిపత్యం కొరకు చేసే పోరాటంలో ప్రధానోపాధ్యాయులను ఇబ్బందులు గురిచేస్తారట...!? ఈ తంతు తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం ఆరూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతుందట. ఆరూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. మూడవ తరగతిలో ఇద్దరు, నాలుగవ తరగతిలో ఇద్దరు, ఐదవ తరగతిలో ఒక్కరు, ఆరవ తరగతిలో 28 మంది, ఏడవ తరగతిలో 30 మంది, ఎనిమిదో తరగతిలో 37 మంది, తొమ్మిదవ తరగతిలో 36 మంది, పదవ తరగతిలో 45 మంది విద్యార్థిని విద్యార్థులు ఆరూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనుభ్యసిస్తున్నట్లు సమాచారం. ఈ విద్యార్థిని విద్యార్థులకు పాఠాల బోధన కొరకు దాదాపు 12 మంది ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను ప్రభుత్వం నియమించినట్లు సమాచారం. అయితే ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సామాజిక వర్గాల అంతర్గత విభేదాలతో విద్యార్థులకు పాఠాల బోధనను సక్రమంగా నిర్వహించడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఈ పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు రెండు వర్గాలుగా విడిపోయి అంతర్గత సమస్యలను సృష్టిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ రెండు వర్గాలకు చెందిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులను సైతం పట్టించుకోరనే విమర్శలు ఉన్నాయి. పాఠశాలలో ఆదిపత్యం చలాయించేందుకు రెండు వర్గాలకు చెందిన కొంతమంది ఉపాధ్యాయులు వారే సమస్యలు సృష్టించి వారు ద్వారానే వచ్చిన సమస్యలు పరిష్కారం అవుతున్నాయనే విధానాన్ని అమలు చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. అందుకుగాను గత కొద్దిరోజులు క్రితం మధ్యాహ్నం భోజనం విషయంలో కొంతమంది ఉపాధ్యాయులు ఆదిపత్యం దిశగా సమస్యల సృష్టించారనే విమర్శలు ఉన్నాయి. ఇదే తరహాలో పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులను సైతం భయభ్రాంతులకు గురి చేసే ప్రక్రియకు కొంతమంది ఉపాధ్యాయులు పూనుకున్నారనే విమర్శలు చక్కర్లు కొడుతున్నాయి. పాఠశాలలో ఉన్న విద్యార్థులకు చక్కగా పాఠాలు బోధించి ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రభుత్వం సూచిస్తున్నప్పటికీ ఆ సూచనలను కొంతమంది ఉపాధ్యాయులు ధిక్కరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పాఠశాలలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయుల మధ్య సమన్వయ లోపంతో విద్యార్థిని విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కొంతమంది ఉపాధ్యాయుల ఆదిపత్యం కొరకు విద్యార్థిని విద్యార్థులను పావుగా వాడుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. తద్వారా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న అనేక మంది పేద విద్యార్థులు ఉత్తీర్ణత విషయంలో వెనుకబడుతున్నారనే విమర్శలు ఉన్నాయి. ఈ పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు రెండు వర్గాలుగా విడిపోయి ప్రధానోపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పర్యవేక్షించాల్సిన విద్యాశాఖ ఉన్నతాధికారులు పట్టించుకోరనే ఆరోపణలు ఉన్నాయి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల మధ్య ఉన్న సమన్వయ లోపం పేద విద్యార్థుల పాలిట శాపంలా తయారవుతుందనే వాదన బలంగా వినిపిస్తుంది. ఇకనైనా జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు ఆరూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పై ప్రత్యేక దృష్టి సారించి పాఠశాలలో నెలకొన్న కొందరు ఉపాధ్యాయుల సామాజిక వర్గాల ఆదిపత్య పోరుకు చరమగీతం పాడి విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని ఇటు తల్లిదండ్రులు అటు ప్రజలు కోరుతున్నారు.

## అంబేద్కర్, మహాత్మ పూలే జీవిత చరిత్రల రచయిత

# విజయభారతి మరణం తీరని లోటు



ప్రముఖ రచయిత్రి, స్త్రీల హక్కుల ఉద్యమ నేత, కుల నిర్మూలన కోసం అనేక రచనలు రచించమే కాకుండా లోతైన పాండిత్యంతో రామాయణము, మహాభారతం, పురాణాలను నిశితంగా పరిశోధించి అందులో స్త్రీలు, దళితులు అణచవేతను తన రచనల ద్వారా వెలుగెత్తి చాటిన రచయిత , ఈమె రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే జీవిత చరిత్రల పుస్తకాలు ప్రజా బహుళయ్య పొందాయి.

పద్మ విభూషణ్ బోయ భీమన్న కుమార్తె గా,ప్రముఖ పౌరహక్కుల ఉద్యమ నేత బొజ్జా తారకం సతీమణి డాక్టర్: బోయి విజయభారతి మరణం యావత్తు సమాజానికి తీరని లోటని తిరుపతి ఎం.ఆర్ .పల్లి ఆర్పిఐ కార్యాలయము నందు ఆదివారం ఉదయం 11 గంటలకు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా దక్షిణ భారత అధ్యక్షులు పి.అంజయ్య పాల్గొని మాట్లాడుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తెలుగులో డాక్టరేట్ పొందిన మొట్టమొదటి మహిళా విజయభారతి గారే ,ఈమె రచించిన షట్చక్రవర్తులు అనే పుస్తకానికి 2003లో కెనడాలోని అంబేద్కర్ ఇంటర్నేషనల్ మిషన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాహిత్య అవార్డులు వచ్చాయి.అని అంజయ్య గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో టిటిడి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు డాక్టర్: ఎం. ప్రసాదరావు, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు చిన్నం కాయళయ్య రిపబ్లికన్ పార్టీఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు ఏ. సుబ్రహ్మణ్యం వేమన విజ్ఞాన సభ్యులు నడ్డి నారాయణ, బుద్ధ విహార్ అధ్యక్షులు మునిరత్నం, సభ్యులు పి. కృష్ణయ్య, రాజమాణిక్యం, డాక్టర్: మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతిలో అంతర్జాతీయ స్థాయిలో వ్యాపారాలు

**అభివృద్ధికి ప్రతి వ్యాపారవేత్త సహకరించాలి**

**బిఎన్ఐ ఆధ్వర్యంలో వ్యాపారవేత్తల సమ్మేళనంలో కెవిపి రమేష్**






తిరుపతి : పవిత్ర పుణ్యక్షేత్రం తిరుపతిలో అంతర్జాతీయ స్థాయిలో వ్యాపారాలు అభివృద్ధి చెందే అవకాశం ఉందని, ఇందుకోసం ప్రతి వ్యాపారవేత్త సహకరించాలని బిఎన్ఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కెవిపి రమేష్ అన్నారు. బిఎన్ఐ ఆధ్వర్యంలో అతిపెద్ద వ్యాపారవేత్తల సమ్మేళనం ఆదివారం తిరుపతి నగర పరిధిలోని ఆశా కన్వెన్షన్ సెంటర్ నందు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఎన్ఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కెవిపి రమేష్ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కెవిపి రమేష్ మాట్లాడుతూ తిరుపతిని గ్లోబల్ లెవెల్ బిజినెస్ సెంటర్ గా మార్చడానికి అవకాశాలు మెండుగా ఉన్నాయని కొనియాడారు. ఒకే వేదిక పైన ఇన్ని రంగాలకు చెందిన వ్యాపారవేత్తలు కలవడం గొప్ప అవకాశం అన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి సౌత్ ఇండియాలోని బెంగళూరు, చెన్నై హైదరాబాద్, వైజాగ్ నగరాల నుంచి 750 మంది విచ్చేసి వారి వారి వ్యాపారాల గురించి వివరించి, వ్యాపారాల అభివృద్ధి గురించి తెలుసుకున్నారు. వినియోగదారులకు నాణ్యమైన వస్తువులు అందజేసి, వ్యాపారవేత్తలు నష్టపోకుండా అందుబాటులో ఉన్న ధరలకు వస్తువులు విక్రయించాలని కెవిపి రమేష్ కోరారు. వ్యాపారాలు చేసి లక్షలు కోట్లు సంపాదించాలని దుర్బుద్ధితో వ్యాపార రంగంలో ఎవరు అడుగు పెట్టరాదని, వినియోదారుల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ సరసమైన ధరలకు వ్యాపారాలు చేయాలని ఆయన సూచించారు. భారతదేశ అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిచేందుకు వ్యాపారవేత్తలే కృషి చేయాలని కోరారు. భారతదేశంలో ఎన్నో వ్యాపారాలు ఉన్న ప్రజలు మాత్రం విదేశీ మోజులో పడి మన వ్యాపారాలను నిర్లక్ష్యం చేస్తున్నారని దీనిపైన విస్తృత ప్రచారం చేసి ఇండియా తయారు చేసే వస్తువులను కొనుగోలు చేసేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకోసం ప్రభుత్వాలు కూడా సహకరించాలని తెలిపారు. దేశంలో, రాష్ట్రాలలో ప్రభుత్వాలు భారతదేశంలో తయారు చేసే వస్తువులకు ప్రకటన ఖర్చులు తగ్గించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎన్ఐ కన్సల్టెన్సీ చైర్మన్ పార్థ, కో చైర్మన్ సాయికిరణ్, ఈడి సంతోష్, కార్యక్రమం నిర్వాహకులు వంశీకృష్ణ, బి ఎన్ ఐ సభ్యులు తిరుపతి పరిసర ప్రాంతంలోని వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరి మరణం వెనుక ఎలాంటి కుట్ర లేదు

**సిపిఐ (ఎం)**



సీతారామ్ ఏచూరి గారిని బ్రతికించటానికి ఢిల్లీ ఎయిమ్స్ లో వైద్యులు శక్తి కొలది ప్రయత్నించారని, అయినా, దురదృష్టవశాత్తు అన్ని ప్రయత్నాలు విఫలమై ఆయన మరణించారని సిపిఎం తిరుపతి జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు ఓ ప్రకటనలో తెలిపారు .

సీతారాం ఏచూరి గారికి సరైన వైద్య సౌకర్యం అందకుండా బిజెపి నాయకత్వం కుట్రపూరితంగా వ్యవహరించిందని మాజీ కేంద్ర మంత్రి, కాంగ్రెస్ నాయకులు చింతా మోహన్ చేసిన ప్రకటనను సిపిఎం ఖండిస్తున్నదని తెలిపారు.

నిన్న ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎయిమ్స్ లో చేరినందునే మరణించారని చెప్పడం వాస్తవం కాదని, ఎయిమ్స్ ఒక ప్రభుత్వ రంగ ఆసుపత్రి అని దేశంలోనే ఉన్నత శ్రేణికి చెందిన వైద్యులు అక్కడ ఉన్నారని ఆయన అన్నారు.

చింతా మోహన్ ప్రకటన ఎయిమ్స్ ప్రతిష్టను దిగజార్చే విధంగా ఉందని హాస్పిటల్లోని వైద్యులు చివరి వరకు ఆయనను కంటికి రెప్పలా చూసుకున్నారని, ఉన్నత స్థాయిలో వైద్యుల బృందాన్ని నియమించారని తెలిపారు.

పార్టీ కేంద్ర నాయకత్వం అన్ని రోజులు అటు వైద్యులతోనూ, ఇటు సీతారాం కుటుంబ సభ్యులతోనూ పూర్తిస్థాయిలో సమన్వయం చేసిందని వివరించారు. చింతా మోహన్ చేసిన ప్రకటనకు ఎటువంటి ప్రాతిపదిక లేదని అన్నారు. డాక్టర్లకు దురుద్దేశాలు అంటగట్టే ఆయన ప్రకటనను సిపిఎం తిరస్కరిస్తున్నదని నాగరాజు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మురికి వాడ లో దోమలను నివారించడానికి కమీషనర్ చర్యలు చేపట్టాలి

**సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి యస్. నాగరాజు డిమాండ్**

**ఆదివారము ఉదయం మంగ సముద్రం హౌసింగ్ కాలనీ లో భారత కమ్యునిస్టు పార్టీ సిపిఐ పార్టీ శాఖ సమావేశం కె.రమాదేవి అధ్యక్షతన జరిగింది**

**సమావేశ ప్రాధాన్యత గురించి శాఖ ల పని విధానం గురించి నగర కార్యదర్శి వి. సి .గోపీనాథ్ వివరించారు**







సమావేశంలో సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ .నాగరాజు మాట్లాడుతూ దోపిడీ వ్యవస్థ ఉన్నంతవరకు కమ్యూనిస్టు పార్టీ సజీవంగా ఉంటుందన్నారు. సమసమాజ స్థాపన కోసం, బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారం కోసం ,ఏ ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన రాజీలేని పోరాటాలు చేస్తుందని అన్నారు. ఈ మధ్యకాలంలో కురుస్తున్న వర్షాల కారణంగా చిత్తూరు 50 డివిజన్ లలో ప్రత్యేకంగా మంగసంద్రం హౌసింగ్ కాలనీ, పెద్ద దళితవాడ, ఇరువారం, జానకారపల్లి ,అంబేద్కర్ నగర్, కట్టమంచి,తెనబండ దళితవాడ ,తోటపాళ్యం, వెంగళరావు కాలనీ, మున్సిపల్ స్కావెంజర్స్ కాలనీ, శ్రీనివాస నగర్ ,కుమార్ నగర్ కాలనీ, తంగవేలు కాలనీ ,ఇందిరమ్మ కాలనీ ,చౌటపల్లి ఇందిరమ్మ నగర్ , వన్ ఇయర్ బ్లాక్ లో మురికి కాలువ లో నీళ్లు నిలువ ఉండి దోమలు విపరీతంగా చేరడం తో చిత్తూరు నగర ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని ,ప్రజలకు డెంగు ,మలేరియా ,టైఫాయిడ్ , వైరల్ జ్వరాలు వచ్చే ప్రమాదాలు మెండుగా ఉందని చిత్తూర్ నగరపాలక సంస్థ కమిషనర్ జోక్యం చేసుకొని ముందస్తుగా యుద్ధ ప్రాతిపదిక పైన దోమలను అరికట్టడానికి పాకింగ్ చర్యలు చేపట్టి ప్రజా ఆరోగ్యాన్ని పరిరక్షించాలని ఎస్ నాగరాజు డిమాండ్ చేశారు

ఈ సమావేశంలో సీనియర్ నాయకులు కె.మణి, కాలనీ గ్రామ పెద్దలు శ్రీనివాసులు ,సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు దాసరి చంద్ర , కె.రమాదేవి, లతా రెడ్డి ,గిరిజ ,శాఖ సభ్యులు చాంద్ భాషా, మార్గ బంధు ,పద్మ ,సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు .

# రోడ్డు ప్రమాద బాధితునికి అండగా నిలిచిన ఎమ్మెల్యే షాజహాన్

**బాషా...సిఎం రిలీఫ్ ఫండ్ నుండి రూ.5 లక్షలు మంజూరు**

**బాధిత కుటుంబానికి అందించిన యువ నాయకుడు జునైద్ అక్బరీ: మదనపల్లి.**



సెప్టెంబర్ 29.మనం న్యూస్: మదనపల్లె టౌన్ బాలాజీ నగర్ కు చెందిన చాంద్ బాషా సెప్టెంబర్ 15 న రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స కోసం బెంగళూరు మణిపాల్ ఆసుపత్రికి తరలించడం జరిగింది. నిరుపేద కుటుంబానికి చెందిన చాంద్ బాషా కుటుంబ సభ్యులు చికిత్స కోసం సాయం అందించాలని ఎమ్మెల్యే షాజహాన్ భాషను సంప్రదించడం జరిగింది. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి వైద్య చికిత్స కోసం నగదు ముంజూరు కోసం సిఎం రిలీఫ్ ఫండ్ అధికారులకు సిఫార్సు చేశారు. సిఎం రిలీఫ్ ఫండ్ నుంచి బాధిత కుటుంబానికి రూ.5 లక్షల రూపాయలు ముంజూరు కావడం జరిగింది. సంబదిత చెక్కును బాధిత కుటుంబ సభ్యులైన చాంద్ భాషా వదిన ఆయిషా కు ఎమ్మెల్యే తనయుడు, యువ నాయకుడు జునైద్ అక్బరీ చేతుల మీదుగా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోయకొండపై పెరిగిన భక్తుల రద్దీ...



చౌడేపల్లి సెప్టెంబరు 29 మనం న్యూస్: శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మ ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ పెరిగింది భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు ఉదయాన్నే ఆలయ వేద పండితులు అర్చకులు ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష అభిషేకం అలంకరణ నిర్వహించారు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆలయంలోని క్యూ లైన్ లోని భక్తులతో కిటకిటలాడాయి రాష్ట్రం నుంచి కాకుండా కర్ణాటక తమిళనాడు నుంచి అధిక సంఖ్యలో వచ్చిన భక్తులకు ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం అధికార సిబ్బంది భక్తులకు సేవలు అందించారు

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహణ: జిల్లా కలెక్టర్.



చిత్తూరు,సెప్టెంబర్ 29: :సెప్టెంబర్ 30 తేదీన సోమవారం చిత్తూరు కలెక్టరేట్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ను ఉ.10 గం.ల నుండి మ.1 గం.వరకు కలెక్టరేట్ లోని నూతన సమావేశపు మందిరం నందు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పక హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. దీని తో పాటు నియోజక వర్గ,మండల స్థాయిలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నియోజక వర్గ, మండల స్థాయి అధికారులందరూ విధిగా హాజరుకావాలని ఆదేశించారు.





## గెటప్ వేసే రోజాపై టీటీడీ కేసు పెట్టాల్సిందే: కిరణ్ రాయల్...

చిత్తూర్ : రోజాపై టీటీడీ కేసు పెట్టాల్సిందేనంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు తిరుపతి జనసేన ఇన్ చార్జ్ కిరణ్ రాయల్. లడ్డును చూసి భక్తులు భయపడింది జగన్ ప్రభుత్వంలోనే%ా% అది రోజా తెలుసుకోవాలన్నారు.రోజా కన్న గెటప్ కు, సెటప్ లు ఎవరు చేస్తారా అని ప్రశ్నించారు. తిరుమల లడ్డు వద్దని ఎవరు చెప్పారని నిలదీశారు. లడ్డు పై అవమానకరంగా మాట్లాడినా రోజా పై టిటిడి కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. జగన్ కు అసలు నోటీసులు ఇవ్వలేదన్నారు.జగన్ కు నోటీసు ఇచ్చామని అబద్ధం చెప్పి తిరుమల కు రాకుండా తప్పించుకున్నారు..మతాల మధ్య జగన్ చిచ్చు పెట్టి తిరుపతిలో గొడవలు సృష్టించాలని చూశారని వివరించారు తిరుపతి జనసేన ఇన్ చార్జ్ కిరణ్ రాయల్. డిక్లరేషన్ ఇవ్వాలనే ఉద్దేశంతోనే జగన్ రాలేదు%ా%. వైసిపి ప్లాన్ వర్క్ అవుట్ కాకపోవడంతో జగన్ రాలేదన్నారు.డిక్లరేషన్ సంతకం పెట్టకపోతే ఈవో గుడిలోకి రానివ్వరు.. పెడితే ఇంట్లో ఆయన సతీమణి రానీయ్యారని%ా% వెంకటేశ్వర స్వామీ జగన్ ను రాకుండా అపారని సెటైర్లు పేల్చారు.

## పీఎం మనసులోని మాట ఎపి సోడ్ ని తిలకించిన బీజేపీ నాయకులు




శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 29,మనం న్యూస్.భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి,అసెంబ్లీ కన్వీనర్ కోలా ఆనంద్ స్థానిక పార్టీ కార్యాలయంలో సప్తగిరి డిడి ఛానల్ లో మాన్ కి బాత్ కార్యక్రమంను తన పార్టీ కార్యకర్తలు, చుట్టుప్రక్కల ఉన్న ప్రజలుతో కలసి వీక్షించారు.ఈ సంద్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన మనసులోని మాటను బయట పెడుతూ దేశ పౌరుల ప్రతిభను గుర్తించి, మానవాళితో అనుబంధం ఏర్పరుచుకుని, జాతీయ ఇష్టాగోష్ఠి కార్యక్రమాన్ని వీక్షించడం సంతోషంగా ఉందన్నారు. ప్రధాన మంత్రి మాటల ద్వారా అనేక నిజ జీవిత గాథలను, ప్రతిభావంతుల, అజ్ఞాత యోధుల కథలను వింటూ ప్రజలు మంచి స్ఫూర్తి పొందుతున్నారని కోలా ఆనంద్ తెలిపారు. దేశానికి, సమాజానికి సేవ దిశగా తమను తాము పునరంకితం చేసుకుంటూ, జాతి నిర్మాణంలో తమవంతు కృషి చేసేలా ప్రేరణ పొందుతున్నారని, మన్ కీ బాత్ కార్యక్రమం చాలా అవసరమని ఈ సందర్భంగా కోలా ఆనంద్ తెలిపారు.కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ అసెంబ్లీ కో – కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, కొండేటి గోపాల్, అమ్మపాలెం రమణా రెడ్డి, రామ్ ఉమ సింగ్, మండల అధ్యక్షులు కునాటి నాగరాజ, వేడం కృష్ణయ్య, ప్రధాన కార్యద్శులు కోనేటి అయ్యప్ప, పుణ్యం డిల్లి కుమార్, మద్దు వాసు యాదవ్, సీనియర్ నాయకులు పి. ధర్మయ్య యాదవ్, జీ వి అమర్నాథ్, సజ్జల హరీష్, తానికొండ్ల భరత్ కుమార్ నాయుడు, కనపర్తి రవి రాయల్, సుబ్రమణ్యం రాజు, ఈమ్మిడిసెట్టి మోహన్, కటికం చంద్రశేఖర్, ఎన్. గోపి, చోటు, చెంచుయ్య, తిరువీధుల రాజసింహ తదితరలు పాల్గొన్నారు.

## ఎం జి ఎం ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 29,మనం న్యూస్.ప్రపంచ హృదయ దినోత్సవ సందర్భంగా ఆదివారం శ్రీకాళహస్తి ఎం జి ఎం ఆసుపత్రి అద్వర్యం లో శ్రీరామ్ నగర్ కాలనీ రోటరీ క్లబ్ లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి దాదాపు 150 మందికి పైగా హాజరయ్యారు. ఈ వైద్య శిబిరంలో హాజరైన ప్రతిఒక్కరికి ఉచితంగా రక్త పరీక్షలు చెయ్యడమే కాకుండా బీపీ, షుగర్ పరీక్షలు, ఈసీజీ అవసరమగు మందులు ఉచితంగానే అందజేశారు. ప్రపంచ హృదయ దినోత్సవ సందర్భంగా నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో డాక్టర్ వివేక్ చైతన్య గుండెకు సంబంధించిన సూచనలు, సలహాలు ప్రత్యేకంగా తెలియజేసారు. డాక్టర్ దినేష్ (ఎముకల సంబంధిత వైద్య నిపుణులు )డాక్టర్ పవన్ ప్రజలకు కావలసిన వైద్య పరీక్షలు ఉచితంగాచేశారు. డాక్టర్ లక్ష్మి ప్రసన్న పాల్గొన్నారు.రోటరీ క్లబ్ యాజమాన్యం కు రోటరీ క్లబ్ కమిటీ సభ్యులు ధన్యవాదములు తెలిపారు. వైద్య శిబిరంలో ఆసుపత్రి డైరెక్టర్ గుడ్లూరు మయూర్ పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి నియోజకవర్గం లో ప్రజా సమస్యల పరిష్కరించాలని ఎంపీ గురుమూర్తికి వినతి



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 29,మనం న్యూస్.శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రజా సమస్యలను పరిష్కరించాలని తిరుపతి ఎంపీ గురుమూర్తి కి ఆదివారం వారి కార్యాలయంలో సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య వినతిపత్రం అందించారు.శ్రీకాళహస్తి నియోజకవర్గం లో దళితుల ,గిరిజనుల ప్రభుత్వ భూములను అమ్మకూడదు కొనకూడదు అనే నిబంధనలు ఉన్నప్పటికీ అధికార పార్టీకి చెందిన కొంతమంది నాయకులు అతి తక్కువ ధరలకే కొని దళితులకు గిరిజనులకు అన్యాయం చేస్తున్నారన్నారు.అదే విధంగా గిరిజనులపై అగ్రవర్ణాల వారు దాడులు చేస్తున్నప్పటికీ పోలీస్ అధికారులు న్యాయం చేయడం లేదన్నారు.నియోజకవర్గంలో ఉన్న అన్ని పంచాయతీలకు ఎంపీ నిధులను కేటాయించి అభివృద్ధి చేయాలని కోరారు.

## పీపుల్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 29,మనం న్యూస్.ప్రపంచ హృదయ దినోత్సవ%శీ% ను పురస్కరించుకొని శ్రీకాళహస్తిలోని తుఫాన్ సెంటర్ లో ఆదివారం పీపుల్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని డాక్టర్ ఏడుకొండలు వారి మిత్ర బృందంతో కలిసి నిర్వహించారు, మెడికల్ క్యాంపు లో తిరుపతి మెటర్నటీ ఆసుపత్రి మెడికల్ అధికారి డాక్టర్ రాఘవరెడ్డి, ఎస్సీ దంత వైద్యశాల ఆస్పత్రి డాక్టర్ లక్ష్మి నారాయణ,ఈ ఎన్ టి వైద్య నిపుణులు డాక్టర్ కిరణ్, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ మృదుల పాల్గొని తుఫాన్ సెంటర్ కాలనీకి సంబంధించిన గిరిజనులు అనేకమంది కి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. , అనంతరం వారి వారి ఆరోగ్య సంబంధి వ్యాధులకు సంబంధించి ఉచిత మందులను పంపిణీ చేశారు.పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సౌజన్యం తో మెడికల్ క్యాంపు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో ,జి ఎం ఆర్ సుబ్రహ్మణ్యం, , శేఖర్ నాయుడు. షాకీర్ అలీ,మోహన్,రాజేశ్వరరావు, నంద, ముని సుబ్రహ్మణ్యం, రాజా. నాగరాజు. కేశవులు షఫీ, హేమ కుమార్. తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ జాతరలో చల్లా బాబు



పుంగనూరుసెప్టెంబర్29మనంన్యూస్ : మేకనజామాలపల్లి గంగ జాతరకు పుంగనూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి హాజరయ్యారు పుంగనూరు మండలం వనమలదిన్నె పంచాయతీ మేకన జామనపల్లిలో గంగ జాతరను వైభవంగా నిర్వహించారు గ్రామస్తుల ఆహ్వానం మేరకు పుంగనూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి జాతరలో పాల్గొన్నారు అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు గ్రామస్తులు ఆయనకు మంగళ వాయిద్యాలు హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మాధవరెడ్డి, సి.వి.రెడ్డి, పోలీస్ గిరి, శ్రీకాంత్, దేశాధి ప్రకాష్, ఆర్వీటి బాబు, చౌడేపల్లి మండల అధ్యక్షుడు రమేష్ రెడ్డి, టిడిపి నాయకులు గిరి రాజు గ్రామ ప్రజలు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## సోమవారం మీకోసం - ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక...



సెప్టెంబర్ 30 వతేది సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం1గంటల వరకు నిర్వహించనున్నట్లు, ప్రజలు తమ స్థానిక సమస్యలపై అర్జీలు అందించవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ గారు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపర్చాలని కమిషనర్ తెలిపారు.

## కుప్పంలో అటవీ అధికారులు సామిల్లు లో తనిఖీలు



కుప్పం సెప్టెంబర్ 29 మనం న్యూస్: కుప్పం నియోజకవర్గంలో ఉన్న రంపపు కోత మిషన్ల యాజమాన్లకు హెచ్చరిక అటవీశాఖ వారి అనుమతి లేకుండా ఎటువంటి కలపను కూడా సామీల్లోనికి అనుమతించకూడదు అటవీ శాఖ వారు సామిల్ యజమానులకు ఇచ్చిన అనుమతి ప్రకారమే సామిల్లు నడుపుకోవలెను. చట్టానికి వ్యతిరేకంగా నడిపినచో అటవీ శాఖ వారి శాఖపరమైన చర్యలు తీసుకుంటామని సామిల్ యజమానులకు అటవీ శాఖ వారు హెచ్చరించడమైనది .అటవీ శాఖ వారి మినహాయింపు ఇచ్చిన జాతులు కలప తప్ప ఇతర పర్మిట్ కర్రను అనుమతి లేకుండా సామిల్లో లోపలకు కలపను దించుకొనరాదనిఅటవీ రేంజ్ అధికారి హెచ్చరిక అలాగే రెవిన్యూ భూములు ,రైతు పట్టా భూములలో పెంచుకున్న కలప జాతులు,నల్ల తుమ్మ ,తుమ్మ ,మామిడి ,తైలము వీటిని రైతులు అవసరాన్ని బట్టి చెట్లను తొలగించుకొనుటకు రెవిన్యూ అనుమతి గానీ అటవీశాఖ అనుమతి గానీ తప్పనిసరి పొందవలసి ఉంటుందని ఎఫ్ ఆర్ ఓ తెలిపారు

## మాలల ధర్మయుద్ధం విజయవంతం చేయండి

**మాలమహానాడు పిలుపు.**



పీలేరు సెప్టెంబర్ 29 మన%శీ%న్యూస్.: అక్టోబర్ 6వ తేదీ రాయచోటి ఎన్.జి.ఓ.హెూమ్ లో మాలల ధర్మ యుద్ధ సభను విజయవంతం చేయాలని పీలేరు మాల మహానాడు మండల యూత్ ప్రెసిడెంట్ జెట్టి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక లక్ష్మీపురం హాలో మాల చలో రాయచోటి కరపత్రాలు ఆవిష్కరించి మాలల ధర్మ యుద్ధం సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్, రాయలసీమ జిల్లాల కార్యదర్శి నగరిమడుగు సుభాష్ లు మాట్లాడుతూ

దేశంలోని మెజారిటీ ప్రజలైన ఎస్సీ,ఎస్టీలను విభజించి,వారిని బలహీనపరిచే కుట్రలో భాగమే సుప్రీంకోర్టు ఎస్సీ ఎస్టీలను వర్గీకరించి క్రిమిలేయర్ వర్తింప చేయాలన్న తీర్పు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక తీర్పు అని ఆరోపించారు

ఎస్సీ వర్గీకరణకు ఎస్సీ, ఎస్టీ,ల విషయంలో క్రిమిలేయర్ అమలుకు మాలలు మాల మహానాడు ఆధ్వర్యంలో జరుగు ధర్మ యుద్ధాన్ని వందలాదిమందితో రాయచోటి పట్టణంలో జూనియర్ కాలేజీ గ్రౌండ్ నుండి ఎన్ జి ఓ హెూమ్ వరకు ఊరేగింపు నిర్వహించి ప్రజాస్వామ్యవాదులు అందరూ పాల్గొని ధర్మ యుద్ధ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున, బాల గంగాధర్, జెట్టి రాజశేఖర్, గంటా విజయ్ కుమార్,తుమ్మల బాలాజీ,ఎ.రెడ్డప్ప,.విజయ్, తుమ్మల రవిచంద్ర,చెంగమ్మ, సరస్వతి, మంజుల, లక్ష్మీ దేవి, లతా, వినయ్, వంశీ, కుశల్ కుమార్, హర్ష, హేమంత్ కుమార్, భాను ప్రకాష్, లోహిత్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి బ్రహ్మోత్సవ ప్రత్యేక వ్యాసం



### తిరుమలగిరులలో 66 కోట్ల తీర్థాలు...ముక్తిప్రదములు ఏడు!

తిరుమల,29సెప్టెంబర్,మనం న్యూస్: ఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు, కలియుగ ప్రత్యక్షదైవంగా శ్లాఘించబడే శ్రీ వేంకటేశ్వరస్వామి శేషపర్వతం యొక్క ముఖభాగాన్ని వేంకటాద్రి అని, మధ్యభాగాన్ని నృసింహాద్రి అని, వెనుక భాగాన్ని శ్రీశైలంగా పురాణాలు అభివర్ణిస్తున్నాయి.

ఈ శేషగిరులు అనేకానేక వృక్షసంపదకు, జీవసంపదకు, జంతుకోటికి ఆలవాలమే కాకుండా అనేకానేక పుణ్యతీర్థాలు కలిగి జలసంపదకు కూడా నిలయంగా ఉంటుంది. తిరుమలగిరులలో 66 కోట్ల తీర్థాలు! "పుణ్యతీర్థ" మనగా శుభము కలుగజేయు జలవ ని భావం. అట్టి పుణ్యతీర్థములు తిరుమల పర్వతశ్రేణుల్లో 66 కోట్లున్నవని బ్రహ్మపురాణం, స్కంధపురాణము తెలుపుచున్నవి.

అయితే ఈ తీర్థములను ధర్మరతి, జ్ఞాన, భక్తి వైరాగ్య, ముక్తిప్రద తీర్థములు నాలుగుగా విభజించడమైనది. వీనిలో ముఖ్యమైనవి ఈ విధంగా ఉన్నాయి.

ధర్మరతిప్రద తీర్థములుః-

ఈ తీర్థముల దగ్గర నివసించిన లేక స్నానమాచరించిన లేక సేవించిన ధర్మాసక్తి కలుగునని పురాణములు తెలుపుచున్నవి. వీటి సంఖ్య 1008 గా నిర్దేశించడమైనది.

జ్ఞానప్రద తీర్థములుః-

ఈ తీర్థ జలములను సేవిస్తే జ్ఞానయోగం ప్రాప్తి కలుగునని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

ఇవి 108 కలవు. అవి

మను తీర్థము 2. ఇంద్ర 3. వసు 4. రద్ర(11) 5. ఆదిత్య (12) 27. ప్రజాపతి (9) 36. అశ్విని 37. శుక్ర 38. వరుణ్ 39. జాహ్నవి 40. కాపేయ 41. కాణ్వ 42. ఆగ్నేయ 43. నారద 44. సోమ 45. భార్గవ 46. ధర్మ 47. యజ్ఞ 48. పశు 49. గణేశ్వర 50. భౌమాశ్వ 51. పారిభద్ర 52. జగజాడ్యహర 53. విశ్వకల్లోల 54. యమ 55. బ్బారస్పత్య 56. కామహర్ష 57. అజామోద 58. జనేశ్వర 59. ఇష్టసిద్ధి 60. కర్మసిద్ధి 61. వట 62. జేదుంబర 63. కార్తికేయ 64. కుబ్జ 65. ప్రాచేతస (10) 75. గరుడ 76. శేష 77. వాసుకి 78. విష్ణువర్ధన 79. కర్మకాండ 80. పుణ్యవృద్ధి 81. ఋణవిమోచన 82. పార్జన్య 83. మేఘ 84. సాంకర్షణ 85. వాసుదేవ 86. నారాయణ 87. దేవ 88. యక్ష 89. కాల 90. గోముఖ 91. ప్రాద్యుమ్న 92. అనిరుద్ధ 93. పిత్రు 94. ఆర్షేయ 95. వైశ్వదేవ 96. స్వధా 97. స్వాహా 98. అస్థి 99. ఆంజనేయ 100. శుద్ధోదక 101. అష్ట భైరవ (8) - మొత్తం 108 తీర్థములు.

భక్తి వైరాగ్యప్రద తీర్థములుః-

ఇవి జ్ఞానపద తీర్థములకన్నా శ్రేష్టమైనవిగా తెలుపబడుచున్నది. ఈ తీర్థములను సేవించిన పాపపరిహారము, సంసార వైరాగ్యము, దైవభక్తి ప్రాప్తించునని ప్రశస్తి. ఇవి మొత్తం 68 తీర్థములు అవి ఏవనగా .....

చక్ర 2. వజ్ర 3. విష్వక్సేన 4. పంచాయుధ 5. హాలాయుధ 6. నారసింహ 7. కాశ్యప 8. మాన్మథ 9. బ్రహ్మ 10. అగ్ని 11. గౌతమి 12. దైవ 13. దేవం 14. విశ్వామిత్ర 15. భార్గవ 16. అష్టవక్ర 17. దురారోహణ 18. భైరవ, (పిశాచవిమోచనము) 19. మేహ (ఉదరవ్యాధి నాశనం) 20. పాండవ 21. వాయు 22. అస్థి (పునరుజ్జీవన సాధనము) 23. మార్కండేయ (ఆయువృద్ధి) 24. జాబాలి 25. వాలభిల్య 26. జ్వరహర (సర్వజ్వరనాశనం) 27.విషహర (తక్షక విషవ్యాధి నివారకం) 28. లక్ష్మి 29. ఋషి 30. శతానంద 31. సుతీక్షక 32. వైభాండక 33. బిల్వ 34. విష్ణు 35. శర్వ 36. శారభ 37 బ్రహ్మ 38. ఇంద్ర 39. భారద్వాజ 40. ఆకాశగంగ 41 ప్రాచేతస 42. పాపవినాశన 43. సారస్వత 44. కుమారధార 45. గజ 46. ఋశ్యశృంగ 47. తుంబురు 48. థావతారం(10) 58. హలాయుధ 59. సప్తర్షి(7) 66. గజకోణ 67. విశ్వక్సేన 68. యుద్ధసరస్థీ (జయప్రదాయకం) మొత్తం 68 తీర్థములు.

ముక్తిప్రదములు ః- సర్వమానవకోటికి ముక్తి సాధనం కూర్చునవి ఈ తీర్థములు. ఇవి సర్వోత్కృష్టమైనవి. ఇవి మొత్తం ఏడు అవి .....

శ్రీస్వామి పుష్కరిణీ 2. కుమారధార 3. తుంబురు 4. రామకృష్ణ 5. ఆకాశగంగ 6. పాపవినాశనం 7. పాండవ తీర్థం. దీనికి గోగర్భమని నామంకూడా కలదు.

శ్రీస్వామి పుష్కరిణీ తీర్థము ః- శ్రీవారి ఆలయానికి ఈశాన్యదిశలో ఉండే ఈ తీర్థం సర్వోత్కృష్టమైనదిగా, తీర్థరాజంగా శ్లాఘించబడుతున్నది. సాధారణంగా శ్రీవారి వార్షిక నవాహ్నిక బ్రహ్మోత్సవాల్లో, రధసప్తమి తదితర సందర్భాల్లో ఈ తీర్థస్నానం శుభదాయకమని చెప్పుచున్నా, ధనుర్మాసంలో శుద్ధ ద్వాదశి దినమున సూర్యోదయమున ఆరుఘడియల కాలం సర్వోత్తమమైనదిగా పురాణ ప్రశస్తి.

కుమారధార ః- కుంభమాసమునందు మఖానక్షత్రంతో కూడిన పౌర్ణమి పర్వదినము.

తుంబురు ః- మీన మాసమందు ఉత్తర పాల్గుణీ నక్షత్రంతో కూడిన పౌర్ణమి అపరోహ్ణకాలం శుభదినం.

రామకృష్ణ ః- మకరమాస పుష్యమి నక్షత్రాయుత పౌర్ణమి.

ఆకాశగంగ ః- మేషమాస చిత్రానక్షత్రాయుత పౌర్ణమి.

పాపవినాశనం ః- ఆశ్వయుజ మాసమందు శుక్లపక్షమున ఉత్తరాధ నక్షత్రాయుత సప్తమి ఆదివారం లేదా ఉత్తరాభాద్ర నక్షత్రాయుత ద్వాదశి.

పాండవ (గోగర్భం) ః- వృషభమాసమందు శుద్ధ ద్వాదశి ఆదివారము లేదా బహుళ ద్వాదశి మంగళవారం ఉభయయాత్ర సంగమకాలం పర్వకాలము. సంగకాలమనగా ఉదయం 6 ఘడియల నుండి 12 ఘడియల వరకు.

కాగా పైపేర్కొన్న ఈ తీర్థాలలో శ్రీస్వామి పుష్కరిణి, కుమాధార, తుంబురు, రామకృష్ణ తీర్థాలకు ప్రతి వత్సరం ముక్కోటి కూడా అత్యంత వైభవంగా నిర్వహించబడుతున్నది.

### భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికి

# రేణిగుంట విమానాశ్రయం నందు సాదర వీడ్కోలు





రేణిగుంట, సెప్టెంబర్ 29: గౌరవ భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డా. ధనంజయ వై. చంద్రచూడ్ తిరుపతి జిల్లాలో రెండు రోజుల పర్యటన ముగించుకుని నేటి ఆదివారం మధ్యాహ్నం రేణిగుంట విమానాశ్రయం నుండి తిరుగు ప్రయాణమైన భారత సిజెఐ సాదర వీడ్కోలు లభించింది.

జస్టిస్ పి.కృష్ణమోహన్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి అండ్ అడ్మినిస్ట్రేటివ్ జడ్జ్ ఆఫ్ చిత్తూరు జిల్లా, జస్టిస్ వై. లక్ష్మణరావు రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఏపీ హైకోర్టు, జస్టిస్ రాఘవ స్వామి రిజిస్ట్రార్ ప్రోటోకాల్ హైకోర్టు ఆఫ్ ఏపీ, జస్టిస్ రామకృష్ణ రిజిస్ట్రార్ మేనేజ్మెంట్ హై కోర్టు ఆఫ్ ఏపీ, చిత్తూరు జిల్లా ఉమ్మడి డిస్ట్రిక్ట్ ప్రిన్సిపల్ జడ్జి ఈ. భీమారావు, చీఫ్ ప్రోటోకాల్ ఆఫీసర్ గురునాథ్, తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, పి కోటేశ్వరరావు ప్రోటోకాల్ మెజిస్ట్రేట్, ధనుంజయ నాయుడు ప్రోటోకాల్ సూపరింటెండెంట్ తదితరులు భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గారికి సాదర వీడ్కోలు పలికిన వారిలో ఉన్నారు.

# బాలకార్మిక ,భిక్షాటన రహిత తిరుమల గా తీర్చదిద్దుదాం





**రాష్ట్ర బాలల హక్కుల కమిషన్**

తిరుమల, సెప్టెంబర్29: తిరుమలలో బాలకార్మికులు, భిక్షాటన లేకుండా సంబంధిత అధికారులు అందరూ సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్మన్ కేసలి అప్పారావు, సభ్యులు త్రిపర్ణ ఆదిలక్ష్మి మరియు బత్తుల పద్మావతి పేర్కొన్నారు.

తిరుమలలో ముఖ్యమైన వీధుల్లో దుకాణాల్లో,హెూటల్స్ లో బాలకార్మికులను మరియు భిక్షాటన చేస్తూ ఉన్న బాలలను గుర్తించడం వారి ఈ పరిస్థితులకు గల కారణాలపై ఆరా తీయడం జరిగింది. వీరిలో ఎక్కువగా తమిళనాడు కొంతమంది కర్ణాటక మరియు ఒడిస్సా నుండి వచ్చినట్టు గుర్తించడం జరిగింది. ముఖ్యంగా బాలలతో పూసలు బొమ్మలు మొదలగు ఆట వస్తువులు తల్లిదండ్రుల తో కలిసి అమ్మకాలు చేస్తున్నారని అన్నారు. షాపు యజమానులతో సమావేశమై చర్చించి బాలలను పనిలో పెట్టుకుంటే శాఖాపర చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొంతమంది విద్యను మధ్యలో వదిలివేసి బాలకార్మికులుగా, భిక్షాటన చేసేవాళ్ళను గుర్తుంచి వారికి కౌన్సెలింగ్ చేసి మళ్ళీ తిరిగి పాఠశాలల్లో ,పునరావాస కేంద్రాలు లో ప్రవేశించడానికి కొంతమంది తల్లిదండ్రులు అంగీకరించేలా మాట్లాడారు. చంటిపిల్లల తల్లిదండ్రులతో మాట్లాడి వారికి అందుతున్న సేవలు గురించి ఆరా తీయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారి శివ కుమార్ ,విజిలెన్స్ అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

**అంగన్ వాడి వర్కర్ల పట్ల రాజకీయ వేధింపులు ఆపాలని చేస్తున్న ఆందోళనను జయప్రదం చేయండి**

**జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ పిలుపు**

జిల్లా వ్యాప్తంగా అన్ని రకాల కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్,%ఝాజుూ% ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని అంగనవాడి, స్కీమ్ వర్కర్ల పట్ల రాజకీయ వేధింపులు ఆపాలని డిమాండ్ చేస్తూ రేపు కడప కలెక్టరేట్ వద్ద జరుగు ఆందోళనను జయప్రదం చేయాలని సిఐటీయు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మనోహర్ శ్రీనివాసలరెడ్డి జిల్లా కోశాధికారి లక్ష్మీదేవి సీఐటీయూ నగర అధ్యక్ష కార్యదర్శులు పి వెంకటసుబ్బయ్య %జూ% చంద్ర రెడ్డిలు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.

ముఖ్యంగా జిల్లాలో అన్ని రకాల కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు 20,000 దాకా ఉన్నారని తెలిపారు రిమ్స్ రెసిడెన్షియల్,మున్సిపల్ విద్యుత్ ఆర్టిపిపి వీఆర్ఏ, ఎస్ ఎస్ ఏ ,హౌసింగ్,ఏపీ సివిఎస్ఎఫ్, ఎన్ హెచ్,యం,విద్య వైద్యరంగం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ డిపార్ట్ మెంట్ లలో పనిచేస్తున్న

అన్ని రకాల కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ,థర్డ్ పర్సన్ ,%ఝాజుూ% ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు అవుట్సోర్సింగ్ ఉద్యోగులు లేకుండా ఏ డిపార్ట్ మెంట్ లేదన్నారు. అలాంటి వారికి ఇచ్చే వేతనాలు ఏమాత్రం సరిపోవక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు . సేమ్ పనిచేస్తున్న పర్మెంటు ఉద్యోగులు ఒక జీతం కాంట్రాక్టు ఉద్యోగులకు ఒక జీతం ఇవ్వడం,వివక్ష చూపడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేసి ఆదుకోవాలని కోరారు. మినిమం కనీస వేతనం కూడా ఇవ్వకపోవడం దారుణమని తెలిపారు. అంతేకాకుండా జిల్లాలో అంగన్వాడి వర్కర్ల పట్ల స్కీమ్ వర్కల పట్ల రాజకీయ వేధింపులు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేసే అన్ని రకాల పనులలో అంగన్వాడి వర్కర్లు కృషి ఉన్నదని గుర్తు చేశారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు అసెంబ్లీ సాక్షిగా ఎవరి పట్ల కక్ష సాధింపు చేయకూడదని ప్రకటించినప్పటికీ ,జిల్లాలో అంగన్వాడి వర్కర్ల పట్ల కొంత మంది రాజకీయ వేధింపులకు పాల్పడడం, ఒత్తిడి చేయడం బెదిరించడం, తాళాలు వేయడం తీసేస్తామని భయభ్రాంతులకు గురి చేయడం దారుణమని తెలిపారు ఇలాంటి పరిస్థితుల్లో జిల్లా కలెక్టర్ గారు,ఐసిడిఎస్అధికారులు జోక్యం చేసుకొని అంగన్వాడీ వర్కర్ల న్యయంచేసి రక్షణ కల్పించి వారి ఉద్యోగాలకు భద్రత కల్పించాలని కోరారు. .కనుక పర్మనెంట్ ,వేదింపులు ఆపాలని చేస్తున్న ఆందోళనకు రేపు ఉదయం 10 గంటలకు కడప కలెక్టరేట్ వద్దకు చేరుకోవాలని పిలుపునిచ్చారు.

# ఇళ్లల్లో చోరీలకు పాల్పడే అంతర్రాష్ట్ర దొంగ అరెస్టు..

**రూ.28 లక్షల విలువ చేసే బంగారు, వెండి ఆభరణాలు సీజ్..**

**అరెస్టు వివరాలను వెల్లడించిన మదనపల్లి డిఎస్పి కొండయ్య నాయుడు...**



మదనపల్లె, సెప్టెంబర్ 29,మనం న్యూస్: ఇళ్లల్లో చోరీలకు భయపడే అంతరాష్ట్ర దొంగను అరెస్టు చేసి, రూ. 28లక్షల విలువచేసే వెండి, బంగారం సీజ్ చేసినట్లు మదనపల్లె డిఎస్పీ కొండయ్య నాయుడు తెలిపారు. ఆదివారం మదనపల్లి తాలూకా పోలీస్ స్టేషన్ లో నిందితుడి అరెస్టు వివరాలనుమీడియాకు వెల్లడించారు. కర్ణాటక రాష్ట్రం, శ్రీనివాసపురం తాలూకా, బైరిగానిపల్లెకు చెందిన ముట్రోల్ల చలపతి కొడుకు టిసి. నాగరాజా (30) కర్ణాటక రాష్ట్రం నుంచి మదనపల్లి, రామసముద్రం మండలాలలో తాళంవేసిన ఇళ్లల్లో చోరీలకు పాల్పడేవాడన్నారు. ఈ క్రమంలో నేరాలను అరికట్టేందుకు జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు సూచనల మేరకు డిఎస్పీ కొండయ్య నాయుడు, తాలూకా సీఐ కళ వెంకటరమణ, ఎస్సై హరిహర ప్రసాద్, క్రైమ్ పార్టీ ఎస్ఐ చంద్రశేఖర్, సిబ్బంది రాఘవ, శంకర, సేన తదితరుల బృందంతో దొంగల కోసం ముమ్మరంగా గాలిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే నాగరాజా తన వెంట ఒక మైనర్ యువకున్ని వెంటబెట్టుకుని ఆదివారం మదనపల్లి–చెంపకూరు రోడ్డులోని కొత్తపల్లి గ్రామం, ఈశ్వరమ్మ కాలనీ పెట్రోల్ బంకు వద్ద అనుమానాస్పదంగా ఉన్న నాగరాజును, అతని వెంట ఉన్న మైనర్ యువకున్ని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. పట్టుబడిన నిందితుని వద్ద రూ. 28 లక్షల విలువచేసే 400 గ్రాముల బంగారు ఆభరణాలు, 120 గ్రాముల వెండి ఆభరణాలు సీజ్ చేసి పోలీస్ స్టేషన్కు తీసుకురావడం జరిగిందన్నారు. విచారణ అనంతరం, పట్టుబడ్డ నిందితుడు పలు దొంగతనం హత్య కేసుల్లో నిందితుడిగా ఉన్నాడని, ఏపీ తో పాటు కర్ణాటక రాష్ట్రాల్లో కేసులు ఉన్నాయని డిఎస్పి తెలిపారు. పాత నేరస్తుడిగా గుర్తించి కేసు నమోదు చేసి అరెస్టు చేశామని తెలిపారు. దొంగను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సీఐ కళా వెంకటరమణ, ఎస్సై హరిహర ప్రసాద్, క్రైమ్ ఎస్ఐ చంద్రశేఖర్, ఏఎస్ఐ సుబ్రమణ్యం, క్రైమ్ పార్టీ సిబ్బంది రాఘవ, శంకర, సేన తదితరులను అభినందించి వారికి క్యాష్ అవార్డులను అందజేసినట్లు డిఎస్పి తెలిపారు.

# వలసారెడ్డి అన్నదాన సత్రం - పేదోళ్ళ ఆకలిని తీరుస్తున్న అక్షయ క్షేత్రం





**కర్ణుడి కూడా దక్కని భాగ్యం శివప్రసాద్ రెడ్డి దాన సౌశీల్యం**

**వలసారెడ్డి పేదోళ్ళపాలిట కేడెముగా సాక్షాత్కరించిన వైనం**

చిన్నగొట్టిగల్లు సెప్టెంబర్ 29 మనం న్యూస్ : చిన్నగొట్టిగల్లు మండల కేంద్రంలో వలసారెడ్డి శివ ప్రసాద్ రెడ్డి స్థాపించిన అన్నదాన సత్రం పెద్దోళ్ల ఆకలి బాధల్ని తీర్చే అక్షయ క్షేత్రంగా మారింది. శక్తి లేని వృద్దులకైతేనేమి , పల్లె ప్రాంత ప్రజలకైతేనేమి ... కుటుంబ కలహాలతో కలత చెందిన అవ్వతాతలకైతేనేమి..., కడుపుమాడే పరిస్థితులు దాపురించినప్పుడు,ఆకలి బాధల్ని తీర్చుకోవడానికి,పట్టెడన్నం అడగడానికి పెద్దరికం అడ్డుపడొచ్చున వారికైతేనేమి .... సొంత పనుల కోసం ఆఫీసుల చుట్టూ తిరిగి అలసట చెందిన కొంతమంది పేదోళ్ళకైతేనేమి ,జేబులో చిల్లి గవ్వలేకపోయినా,ఆకలి బాధలను తట్టుకోలేక కడుపు మాడ్చుకునే పరిస్థితులు ఎదురైన వారికైతేనేమి ...ఎవరైతేనేమి ఏ ప్రాంతం వాళ్ళైతేనేమి, చిన్నా,పెద్ద, పేద,ధనిక, ఆడ మగ, ముసలి ముతక అనే భేదం లేకుండా ,ఏ పరిస్థితుల్లో ఉన్నవారికైనా సరే ఇప్పుడు అందరి ఆకలి బాధలకు ఒక్కటే సమాధానం, వలసా రెడ్డి శివ ప్రసాద్ రెడ్డి చేపట్టిన అన్నదానమే ..ఇలా ఒకరా ఇద్దరా, వందల సంఖ్యల్లో, ఒక రోజా, వారమా, ప్రతిరోజూ నిత్యము అన్నదానమే. ఏ నోట విన్నా వలసారెడ్డి శివ ప్రసాద్ రెడ్డి మాటే.కాలే కాలే కడుపులతో పట్టెడన్నం కోసం ఆకలి బాధలతో వచ్చిన ఆ నిరశ్రాయులకు , కడుపు నింపే వలసారెడ్డి అన్నదాన సత్రము ఆ అభాగ్యుల పాలిట అక్షయ క్షేత్రంగా మారింది. కడుపు నిండిన ఆ పేదోళ్లు, మానవునిలో మాధవుడ్ని చూసేలా తమ నిండు మనస్సు తో శివ ప్రసాద్ రెడ్డి సేవలను దీవిస్తూ నీవు ఎక్కడున్నా చల్లంగా ఉండాలయ్యా అంటూ ఆశీర్వాదిస్తుండడం ఆ ఆకలి బాధలను ఎరిగిన ఆ పేదోళ్లకే సాధ్యమైంది.

**కర్ణుడికి కూడా దక్కని భాగ్యం శివ ప్రసాద్ రెడ్డి దాన సౌశీల్యం....!**

మహాభారత యుద్ధంలో కర్ణుడు మరణించిన తరువాత స్వర్గానికి వెళ్ళాడు. అక్కడ కర్ణునికి అన్ని సౌకర్యాలు లభించాయి. స్వాగత సత్కారాలు లభించాయి. ఏది కావాలంటే అది పొందే అవకాశం ఉంది. అన్నీ అందుబాట్లో ఉన్నాయి. ఏంలాభం...! కర్ణుడికి ఏదో అసంతృప్తి. ఏదో వెలితి. ఎంత తిన్నా కడుపు నిండినట్టుండడంలేదు. సంతృప్తినేది లేదు. ఎందుకు ఈ విధంగా ఉంటుందో అతనికి అర్థం కావడంలేదు. ఇదే మాట దేవేంద్రుడిని కర్ణుడు అడిగాడు . అప్పుడు దేవేంద్రుడు చిరునవ్వుతో నీవు అనేక దానాలు చేసావని,అడిగినవాడికి లేదనకుండా ఇచ్చే దానకర్ణుడివని చెప్తారు. మరి ఎప్పుడైనా అన్నదానం చేసావా?" అనడిగాడు. దానికి సమాధానం లేదు. నేనెన్నో దానాలు చేసాను గాని అన్నదానం మాత్రం చేయలేదు అన్నాడు కర్ణుడు.'పోనీ అన్నం పెట్టే ఇల్లయినా చూపించావా?" అనడిగాడు దేవేంద్రుడు. కాస్త ఆలోచించిన కర్ణుడు చెప్పాడు "అవును, ఓ బీదవాడు నా దగ్గరకు వచ్చి అన్నం పెట్టించమని అడిగాడు. అపుడు నేను ఏదో ధ్యాసలో ఉండి, నాకు అవకాశం లేదు గానీ... అక్కడ ఆ ఇంటికి వెళ్ళు అని ఒక ఇంటిని చూపించాను అని చెప్పాడు. అన్నదానం చేసే ఇంటిని చూపించిన నీ వేలిను నోట్లో పెట్టుకోమన్నాడు ఇంద్రుడు. సరేనని ఆ వేలిని నోట్లో పెట్టుకున్నాడు కర్ణుడు. ఒక్క గుటక వేసాడు. ఆ క్షణంలోనే అతని కడుపు నిండిపోయింది. అంతవరకున్న అసంతృప్తి మటుమాయమైంది. ఎనలేని తృప్తి కలిగింది. ఈ కథనం ద్వారా అన్నదానం యొక్క మహత్యం, దాని ప్రాశస్త్యం తెలుస్తోంది.

అలక్ష్యం చేస్తే భుక్తి కోసం వెంపర్లాడక తప్పని పరిస్థితిని చవిచూడవలసి వస్తుంది. మనిషి పుట్టేప్పుడు ఏమి తీసుకురాడు, ఈ మధ్యకాలంలో ఏం సంపాదించినా, ఎంత కూడబెట్టినా పోయేటప్పుడు ఎవరూ ఏమి తీసుకువెళ్ళరు. కేవలం మంచి చెడు కర్మ ఫలితాలు తప్ప. భగవంతుడిచ్చిన సంపదలో మనిషి బ్రతికి ఉన్నన్ని రోజులు " అహంబ్రహ్మాస్మి"భావనతో తనలో దైవత్వాన్ని అలవరచుకుని తనకు కలిగినంతలో సాటి జీవులకు, ప్రాణులకు దానధర్మాలు చేయాలనుకున్నాడు వలసారెడ్డి శివప్రసాద్ రెడ్డి . "క్షుద్బాద" ఆకలి అనేది మనకు ఎలా ఉంటుందో ఎదుటివారి ఆకలి కూడా అలాంటిదే అని గ్రహించే స్థాయికి 'స్థితి' కి వచ్చిన ఆయన . ఆకలి బాధ అనేది అందరికీ ఒకేలాగే ఉంటుందని గ్రహించి సాటివారి ఆకలిని తీర్చాడు . అన్నాన్ని గౌరవించాడు .. నలుగురిని ఆదరించాడు ..మానవుడైన గానీ శివ ప్రసాద్ రెడ్డి చేస్తున్న సేవా మేలులు పేదోళ్ళ పాలిట దైవంగా కొనియాడబడుతుండటం వలసారెడ్డి కే సాధ్యమైంది.

**మొగిలి ఘాట్ లో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు**

# చిత్తూరు పోలీసు వారి ఇంటర్సెప్టర్ వాహనం ఏర్పాటు






ఇంటర్సెప్టర్ వాహనం ఏర్పాటుతో వాహనాల వేగాన్ని పర్యవేక్షించడం మాత్రమే కాకుండా, రోడ్డు భద్రతా నియమాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

"ప్రాణాలు విలువైనవి. వేగాన్ని నియంత్రించండి, సురక్షితంగా గమ్యం చేరుకోండి."

"ప్రతీ ప్రయాణం ప్రారంభం, సురక్షిత ముగింపు మీ చేతుల్లోనే ఉంది."

"ప్రతి వేగానికి ఒక మూల్యం ఉంది, ఆ ధర మీ ప్రాణం కావచ్చు."

"రోడ్డు భద్రతా నియమాలు మీ సురక్షిత ప్రయాణానికి రక్షణ కవచం."

"వేగం కేవలం మీ గమ్యం వైపు తీసుకెళ్ళడమే కాదు, అది ప్రమాదాలను సమీపంలోకి తీసుకువస్తుంది."

"మద్యం సేవించి వాహనం నడపడం అనేది కేవలం చట్టానికి వ్యతిరేకం కాదు, అది మీ ప్రాణాలకు, ఇతరుల ప్రాణాలకు ప్రమాదకరం."

చిత్తూరు జిల్లా ఎస్పీ శ్రీ వి.ఎన్. మణికంఠ చందోలు, %ఖా.

చిత్తూరు జిల్లా, బంగారుపాళ్యం మండలం లోని మొగిలి ఘాట్ రోడ్డులో తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి, ప్రజలు తమ విలువైన ప్రాణాలు రోడ్లపై పోగొట్టుకుంటున్నారు. ఈ ప్రమాదాల ప్రధాన కారణం వాహనాల వేగం. వాహనదారులు ఘాట్‌లో నిర్దిష్ట వేగ పరిమితి కంటే ఎక్కువగా డ్రైవ్ చేయడం వల్ల తీవ్ర ప్రమాదాలు జరుగుతున్నాయి. వీటిని నియంత్రించడానికి మరియు ప్రజల ప్రాణాలను రక్షించడానికి జిల్లా ఎస్పీ శ్రీ వి.ఎన్. మణికంఠ చందోలు, %ఖా% గారు మొగిలి ఘాట్ ప్రాంతంలో వాహనాల వేగాన్ని పర్యవేక్షించడానికి ఒక 'ఇంటర్సెప్టర్ వాహనం' ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వాహనం ప్రత్యేకంగా వాహనాల వేగాన్ని కొలిచే అత్యాధునిక పరికరాలతో అమర్చబడి ఉంది. 40 కిమీ/గం పైగా వేగంతో వెళ్ళే వాహనాలను ఈ ఇంటర్సెప్టర్ వాహనం ద్వారా గుర్తించి, పోలీసు సిబ్బంది వారికి జరిమానా విధించడం జరుగుతుంది. దీని ద్వారా మొగిలి ఘాట్ ప్రాంతంలో ప్రమాదాలను తగ్గించవచ్చు. ఇంటర్సెప్టర్ వాహనం ఏర్పాటుతో వాహనాల వేగాన్ని పర్యవేక్షించడం మాత్రమే కాకుండా, రోడ్డు భద్రతా నియమాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను పాటించడం, సురక్షితంగా ప్రయాణించడం అనేది అత్యంత ముఖ్యమని చిత్తూరు ఎస్పీ గారు సూచించారు. రోడ్డు భద్రతా సూచనలతో కూడిన సంకేతపతకాలు వివిధ పాయింట్లలో ఏర్పాటు చేయడం జరిగింది. ఘాట్ ప్రాంతంలో ట్రాఫిక్ పెట్రోలింగ్ టీమ్‌లు ఎప్పటికప్పుడు నిఘా ఉంచి, ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణ సహాయం అందించే ఏర్పాట్లు చేశాము. డ్రైవర్‌లకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించడానికి చిత్తూరు పోలీసులు తరచుగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. ప్రయాణీకులు ఎప్పటికప్పుడు సీటు బెల్టులు ధరించడం ద్వారా ప్రమాదాల తీవ్రతను తగ్గించవచ్చునని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు ధరించడం అనేది అత్యంత ముఖ్యమైన రక్షణ చర్య అని, మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదకరమని, పోలీసులు మద్యం సేవించి డ్రైవింగ్ చేసే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు.

మొగిలి ఘాట్‌లో జరిగిన అనేక రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని, ఈరోజు నుండి ప్రారంభించిన ఈ ఇంటర్సెప్టర్ వాహనం ఘాట్ ప్రాంతంలో రోడ్డు భద్రతను మరింత కఠినంగా పర్యవేక్షించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. వేగం నియంత్రణతో పాటు, వాహనదారులకు సరైన అవగాహన కల్పించడం ద్వారా ప్రమాదాలను నివారించడంలో ముఖ్యపాత్ర పోషిస్తుందని ఎస్పీ గారు ఒక ప్రకటనలో తెలిపారు.

# లడ్డు కల్తీలో బాధ్యులైన ఉద్యోగుల్ని తొలగించాలి

**పవన్ చెప్పినట్లు ధర్మ రక్షణ బోర్డును ఏర్పాటు చేయాలి**

**హిందూ జనజాగృతి సమితి డిమాండ్**



ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఆధ్యాత్మిక దేవాలయం.. తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదంలో కల్తీని ప్రోత్సహించిన.. టీటీడీ ఉద్యోగులను వెంటనే విధుల నుంచి తొలగించాలని హిందూ జాగృతి సమితి రాష్ట్ర సమన్వయకర్త చేతన్ జనార్ధన్ డిమాండ్ చేశారు. తిరుపతి ప్రెస్క్లబ్లో ఆదివారం మీడియా ముందు జనజాగృతి సమితి సభ్యులు వినోద్ , శ్రీనివాస్ ఆచారి , రమేష్ , రమాదేవి తదితరులతో కలిసి చేతన్ మాట్లాడుతూ.. లడ్డు కల్తీలో పాలుపంచుకున్న వారిని మరియు అన్యమతస్తులతో కలిపి కల్తీకి తావులేని మరోచోట కు బదిలీ చేయాలని కోరారు. టీటీడీ ని ఆర్టిఐ పరిధిలోకి తీసుకురావాలన్నారు. టీటీడీ ఆలయాల 2 కిలోమీటర్ల పరిధిలో మద్యం , మాంసం దుకాణాలను నిషేధించాలన్నారు. ఇతర మతాల మక్కా మసీద్ , వాటికన్ టెంపుల్ సిటీలలో ఇతర మతాల వారిని ఎలా అనుమతించరో... అదే విధంగా అన్యమతస్తులను శ్రీవారి దర్శనానికి అనుమతించరాదని తెలిపారు.






## మదనపల్లి పట్టణంలో మరో 10 అక్షరధాత్రి సెంటర్లు.

మదనపల్లి,సెప్టెంబర్ 29,మనం న్యూస్: పేద, నిరుపేద పిల్లలకి ఉచిత విద్యను అందించడమే అక్షరధాత్రి కేంద్రాల ముఖ్య ఉద్దేశమని మంజుల పవర్ చానల్ మరియు జీవధాత సేవా ట్రస్ట్ అధినేత మంజుల అన్నారు.ఆదివారం మదనపల్లి ధాత్రీ ఆనంద నిలయం నందు మరో 10 అక్షరధాత్రి సెంటర్లకు శ్రీకారం చుట్టారు,పది అక్షరధాత్రీ సెంటర్స్ కి సపోర్ట్ చేయబోతున్న మంజులమ్మకి ధాత్రి ఫౌండేషన్ నిర్వాహకరాలు డాక్టర్ స్వాతి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మంజుల పవర్ ఛానల్ మరియు జీవదాత సేవ ట్రస్ట్ అధినేత మంజులమ్మ, తిప్పన్న,గిరీష్–రేఖ దంపతులు, అమ్మ అభిమానులు, అక్షరధాత్రి సిబ్బంది,300 మంది అక్షరధాత్రి విద్యార్థులు, ఆనంద నిలయం వృద్ధులు, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ప్రపంచ బదిరుల దినోత్సవం మరియు ప్రపంచ సంకేత భాషా దినోత్సవం



ప్రపంచ బదిరుల దినోత్సవం మరియు ప్రపంచ సంకేత భాషా దినోత్సవం సందర్భంగా తితిదే లో మొదటిసారిగా వేడుక జరిగింది, ఈ సందర్భంగా తితిదే వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీ ఆనంద్ రాజు గారు మరియు తితిదే ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ చీర్ల కిరణ్ గారు విచ్చేసి ఉద్యోగసేవ లో మరియు ఆట పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన తితిదే ఉద్యోగులకు ప్రశంసపత్రాలు మరియు బహుమతులు ఇచ్చారు.

ఈ సందర్భంగా తితిదే బదిరుల ఉద్యోగ సంఘాల అధ్యక్షుడు శ్రీ సునీల్ కుమార్ యాదవ్, సెక్రటేరీ శ్రీ బాబు, చంద్రశేఖర్, శ్రీకాంత్, హరిహర ప్రసాద్, మరియు బదిరుల సంఘం సభ్యులు, ఉద్యోగులు గౌరవనీయులైన తితిదే శ్రీ కార్యనిర్వహణాధికారి వారైన శ్రీ శ్యామల రావు గారికి అడిషనల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ వెంకయ్య చౌదరి గారికి సంయుక్త కార్యనిర్వహణాధికారి శ్రీ వీరబ్రహ్మం గారికి,సంయుక్త కార్యనిర్వహణాధికారి శ్రీ మతి గౌతమి మేడం గారికి మరియు ఉన్నతాధికారులకు, యూనియన్ నాయకులకు మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

## మహతీలో చిన్నారుల నృత్యాలు

టిటిడి మహతి కళాక్షేత్రంలో శ్రీ స్వరవాణి కల్చరల్ ఆర్ట్స్ అకాడమీ మరియు స్నేహ కల్చరల్ ఆర్ట్స్ అకాడమీల సంయుక్త ఆధ్వర్యంలో నేషనల్ యూనిక్ అవార్డ్స్ 2024 శ్రీ హరి నాట్య నీరాజనం కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ నాట్య అవార్డ్స్ లో స్థానిక భవాని నగర్ లోని సిల్వర్ వోక్స్ స్కూల్ నందు సెకండ్ క్లాస్ చదువుతున్న జీ కీర్తిక చేసిన నృత్య విన్యాసాలకు సభికులు ముగ్దులై కరతాల ధ్వనులతో మెచ్చుకున్నారు.




## శ్రీవారిమెట్టు వద్ద చిరుత కలకలం

శ్రీనివాస మంగాపురం సమీపంలోని శ్రీవారిమెట్టు వద్ద చిరుత పులి కలకలం సృష్టించింది. శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో చిరుత రావ డంతో కుక్కలు అరుస్తూ వెంబడించాయి.చిరుతపులి వాటిపై దాడి చేయడానికి పరుగెత్తడంతో కంట్రోల్ రూమ్ వద్ద ఉన్న సెక్యూరిటీ గార్డు దీపక్ అప్రమత్తమయ్యాడు.కంట్రోల్ రూమ్లోకి వెళ్లి తాళాలు వేసుకున్నాడు.శ్రీనివాసమంగాపురం నుంచి శనివారం ఉదయం 5 గంటలకు భక్తులను శ్రీవారిమెట్టుకు వదిలారు.అదే సమయంలో గార్డు దీపక్ గది నుంచి బయటకు వచ్చి టీటీడీ సెక్యూరిటీ, అటవీ శాఖ అధికారులకు చిరుత గురించి సమాచారమిచ్చాడు.తర్వాత కాలి నడక భక్తులను గుంపులు,గుంపులుగా వదిలారు.

## భారతమ్మ కు నివాళి అర్పించిన డా. చంద్రప్ప

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 29,మనం న్యూస్.ప్రముఖ సీనియర్ పత్రిక సంపాదకులు ఎడిటర్ కి.శే ఆదర్శిని ఎల్లయ్య సతీమణి కి. శే భారతమ్మ గ సంస్మరణ సభ ఆదివారం



నిర్వహించారు.కార్యక్రమానికి బిజెపి తిరుపతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ చంద్రప్ప భారతమ్మ గచిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తూ నివాళులర్పించారు.కార్యక్రమం లో భారతమ్మ కుమారుడు సురేష్ పెళ్ళై, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## వేడుకగా ముగిసిన ఉరుసు ఉత్సవం



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 29,మనం న్యూస్.శ్రీ హజరత్ క్వాజా సయ్యద్ షా జిమ్లేష పీర్ ఖాదిరి వలి అల్లా వారి ఉరుసు వార్షిక గందోత్సవం లో భాగంగా ఆఖరి రోజు ఆదివారం సాయంత్రము దర్గా వద్ద ముగింపు తహలీల్ ఫాతిహా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.అనంతరం భక్తులకు ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు, ఉరుసు కమిటీ సభ్యులు, సీఐ గోపి,పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## పిడుగుపటికి రెండు ఆవులు మృతి



రామసముద్రం, సెప్టెంబర్ 29 మనం న్యూస్ : రామసముద్రం మండలంలోని ఆర్ నడింపల్లె గ్రామపంచాయతీ దిగువ బొంప్పల్లె గ్రామానికి చెందిన రైతు సుబ్రహ్మణ్యం కు చెందిన రెండు పాడి ఆవులు పిడుగు పాటుకు గురైమృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. గ్రామ సమీపంలో ఉన్న టైర్ల ఫ్యాక్టరీ సమీపంలోరేకుల షెడ్డు లో శనివారం రాత్రి కట్టేశారు.ఆదివారం వేకువజామున పడిన పిడుగుపాటుకు రెండు పాడిఆవులు మృతిచెందాయి.రెండు ఆవులు కలిపి ఒక లక్ష నలభై వేల రూపాయలు విలువ చేస్తాయని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరారు.

## బదిలీపై వెళ్లిన పోలీసులకు సన్మానం

సోమల సెప్టెంబర్ 29 మనం న్యూస్ : సోమల పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్లిన సిబ్బందిని ఎస్సై శివశంకర్ మరియు సిబ్బంది ఆదివారం సన్మానించారు. సోమల పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న పలువురు సిబ్బంది చిత్తూరు జిల్లా పరిధిలో ఇటీవల బదిలీపై వెళ్లారు. ఈ నేపథ్యంలో ఎస్సై మరియు హెచ్ సీలు నగేష్, మధు తో పాటు పలువురు పూల మాలలు వేసి శాలువలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన సిబ్బంది వృత్తి పరంగా చేసిన సేవలను కొనియాడారు.ద

## అక్టోబర్ 1 న ఎన్టీఆర్ భరోసా

## సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ

**జిల్లాలో 2,69,677 మందికి సుమారు రూ.113.77 కోట్లు : జిల్లా కలెక్టర్**

చిత్తూరు,సెప్టెంబర్ 29 : అక్టోబర్ నెల లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లు లబ్ధి దారుల ఇంటి వద్ద కే సచివాలయ సిబ్బందిద్వారా పెన్షన్ ల పంపిణీ జరుగుతుందని,జిల్లాలో 2,69,677 మందికి సుమారు రూ.113.77 కోట్లు పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 1వ మరియు 3వ తేదీలలో మాత్రమే పంపిణీ చేయడం జరుగుతుందని, అక్టోబర్ రెండవ తేదీ గాంధీ జయంతి సందర్భంగా ప్రభుత్వ సెలవు దినం తో 3 వ తేదీ కూడా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. వివిధ కేటగిరీల కింద సామాజిక భద్రత పెన్షన్ల ను లబ్ధిదారుల ఇంటి వద్దకే వచ్చి సచివాలయ సిబ్బంది పంపిణి చేస్తారని,అక్టోబర్ 1 వ తేదీన ఉ.6 గం.ల నుండే పంపిణీ చేయడం జరుగుతుందని, అక్టోబర్ 1న మరియు 3వ తేదీలలో మాత్రమే పంపిణి చేస్తారని,పెన్షన్ లబ్ధిదారులు అందరూ అక్టోబర్1 వ తేదీననే తమ ఇంటి వద్దనే ఉండి పెన్షన్ తీసుకోవాలని, ఒకటో తేదీ పెన్షన్ పొంద లేనివారు,3 వ తేదీన తప్పక అందుబాటు లో ఉండి పెన్షన్ తీసు కోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటన లో తెలిపారు... ద

## కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత ఏదీ!



నేడు కాంట్రాక్టు/ పర్మినెంటేతర కార్మికులు అన్ని చోట్లకూ విస్తరించడం అత్యంత తీవ్రమైన సమస్య. మన రాష్ట్రంలో సత్య సాయి జిల్లాలోని 'కియా' కార్ల కంపెనీలోగాని, ప్రపంచంలోనే 103 రాకెట్లను ఒకేసారి ప్రయోగించిన అంతరిక్ష కేంద్రమైన సూళ్ళూరుపేట లోని 'ఇస్రో' పరిశోధనా కేంద్రంతో సహా అన్ని పరిశ్రమలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సర్వీసులన్నింటిలోను, అన్ని రకాల కేంద్ర స్కీమ్ కార్మికులు, విశాఖ స్టీల్ లాంటి భారీ, చిన్న పరిశ్రమలలోని, శాశ్వత పనులన్నింటిలోను కాంట్రాక్ట్ కార్మికులు వేగంగా పెరుగుతున్నారు. సైన్యంలో కూడా 4 సంవత్సరాలకే సర్వీసు పరిమితం చేశారు. రాష్ట్ర సంస్థలలో పెద్దవైన విద్యుత్, ఆర్టీసి లలో సగం మంది కాంట్రాక్ట్/పర్మినెంటేతర కార్మికులు పెరుగుతూ పర్మినెంట్ కార్మికులు తగ్గుతున్నారు. రిటైర్ అయిన పర్మినెంట్ కార్మికుల స్థానంలో కొత్తవారిని తీసుకోవడంలేదు. ఒకే పనిని పక్కనే ఉండి చేస్తున్నా కాంట్రాక్టు కార్మికులను చీప్ లేబర్‌గా వాడుకుంటున్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పులు చెప్పినా ప్రభుత్వాలు పెడచెవిన పెడుతున్నాయి. దేశంలోనే 12 లక్షల మంది కార్మికులు పని చేసే అతి పెద్ద రంగం రైల్వే. కాంట్రాక్టర్లు మారినప్పుడల్లా వర్క్ కాంట్రాక్ట్ పేరుతో ఎంతమంది పని చేయాలనే విషయంలో రైల్వే యాజమాన్యం కాంట్రాక్టర్లకు అడ్డూ ఆపు లేని అధికారాలిచ్చింది. దీన్ని అడ్డం పెట్టుకొని కాంట్రాక్ట్ కార్మికులను ఇష్టం వచ్చినట్లు తొలగిస్తున్నారు. ఈ కార్మికులకు పని గంటలు ఎక్కువ. కాని వీరి జీతాలు గొర్రె తోక బెత్తెడు లాగా ఎన్ని సంవత్సరాలు పని చేసినా పెరగవు. జీతాలు పెంచమని అడిగితే పాతవారిని పనిని నుంచి ఆపి, కొత్తవారిని తక్కువ జీతాలకు తెచ్చుకుంటున్నారు. కాంట్రాక్టర్లు వీరికి ప్రభుత్వ చట్టాలు అమలు చేయడంలేదు. సర్వసంపదలు సృష్టించే కార్మిక వర్గాన్ని అణిచివేసేందుకు పాలకులు కార్పొరేట్లతో కుమ్మక్కవుతున్నారు.

ఉదారవాద విధానాలు మన దేశంలో 1991 నుంచి అమలులోకి వచ్చాయి. అప్పటి వరకూ శాశ్వత స్వభావం కల్గిన పనులన్నింటిలోను పర్మినెంట్ కార్మికులే పనిచేసేవారు. ఎల్.పి.జి విధానాల పేరుతో శాశ్వతమైన పనులు, మెయిన్‌టినెన్స్, ఆపరేషన్, సెక్యూరిటీ, క్యాంటిన్లు ట్రాన్స్‌పోర్టుతో సహా పర్మినెంట్ పనుల్లో కాంట్రాక్ట్ కార్మికులు వచ్చారు. కార్మికులు పోరాడి కాంట్రాక్ట్ లేబర్ (రెగ్యులేషన్ మరియు ఎబాలిషన్) చట్టం–1970ని సాధించుకున్నారు. యూనియన్లు పోరాటాల వల్లే ఈ చట్టం లోని ప్రతి అంశాన్ని అమలు చేయించుకోవడం సాధ్యమైంది. జ్యోతిబసు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఈ చట్టాన్ని ఉపయోగించే పశ్చిమ బెంగాల్‌లోని దుర్గాపూర్ స్టీల్‌ప్లాంట్, ఇస్కో స్టీల్ ప్లాంట్లలో కాంట్రాక్ట్ పద్ధతిని రద్దు చేశారు. ఆ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని చట్టంలో లేకున్నా రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు చేసి వేలాది మంది కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయించారు. ఆ స్ఫూర్తితోనే విశాఖ స్టీల్ ప్లాంట్‌లో 1991లో 1700 మంది క్యాజువల్ కార్మికుల కోసం పోరాడి సిఐటియు నాయకత్వంలో పర్మినెంట్ చేయించాం. కాంట్రాక్టు లేబరు చట్టంలోని గుర్తింపు కార్డు, పే స్లిప్, 20 రోజులకు ఒక ఎర్న్‌డ్ లీవ్, తొలగించినప్పుడు సెక్షన్ 25 ఎఫ్‌ఎఫ్ ప్రకారం రిట్రెంచ్‌మెంట్ నష్టపరిహారం ప్రతి సంవత్సరానికి 15 రోజుల జీతం చొప్పున కాంట్రాక్టు కార్మికులు సాధించుకున్నారు. అంతేగాకుండా గ్రాట్యూటీ చట్టం ప్రకారం 5 సంవత్సరాలు దాటిన వారందరికీ సంవత్సరానికి 15 రోజుల జీతం, బోనస్ చట్టం ప్రకారం బోనస్ తప్పక చెల్లించేవారు. చట్టాలను అమలు చెయ్యకపోతే కార్మికశాఖ ద్వారా అమలు చేయించుకునేవారు. కార్మిక శాఖ నేడు పూర్తిగా చచ్చుబడి పోయింది. నేటికీ అవే చట్టాలున్నా కార్మిక శాఖ నిర్వీర్యం అయింది. ఏ ఒక్క చట్టాన్ని అమలు చేయడంలేదు. యూనియన్ పెట్టుకోవడానికి కార్మిక శాఖకు దరఖాస్తు చేయగానే 7 పేర్లు ఆ కంపెనీ యాజమాన్యానికి వెళ్తున్నాయి. కాంట్రాక్టరు వెంటనే వారిని పని నుంచి తొలగిస్తున్నారు. మిగిలిన కార్మికులు భయపడి యూనియన్లో లేకుండా బానిసల్లాగా పని చేస్తున్నారు. తొలగించిన కార్మికుల వివాదాల్లో కార్మికశాఖ జోక్యం లేదు. కాంట్రాక్టు/పర్మినెంటేతర కార్మికులకు ఉద్యోగ భద్రత కీలకం. ఉన్న ఉద్యోగం పోతుందని కాంట్రాక్టు కార్మికులు భయభ్రాంతులతో పనిచేస్తున్నారు. దీనిని అవకాశంగా తీసుకొని కాంట్రాక్ట్ వర్కర్లకు వర్తించే పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ, బోనస్‌లతో సహా ఏ చట్టాలూ అమలు చేయకుండా కార్మికులకు పంగనామాలు పెడుతున్నారు. ప్రభుత్వాలు పరిశ్రమల్లో తనిఖీలు లేకుండా చేసేశాయి. పరిశ్రమల్లో ప్రాణా లకు కూడా భద్రత లేకుండా పోయింది. నేటి కాంట్రాక్ట్ కార్మికుల దుస్థితికి కారణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలే. పాలకులు కార్పొరేట్ అనుకూల విధానాలు పాటిస్తున్నారు. కార్మికులను పర్మినెంట్ చేస్తే పని చేయరని ప్రచారం చేస్తున్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని తెలుగుదేశం ప్రభుత్వం యాజమాన్యాలకు సులభతర వ్యాపారాన్ని కల్పించడంలో పోటీ పడుతున్నాయి. కార్మికులకు అతి తక్కువ జీతాలు చెల్లించడం, పర్మినెంట్ చెయ్యకపోవడం ఇందులో ముఖ్యమైన విధానం. కార్మికులు పోరాటాలు చేస్తే అణచివేయటం కూడా ఈ విధానంలో భాగమే. ప్రభుత్వ విధానాల వల్ల పర్మినెంట్ కార్మికులు కూడా తీవ్రంగా నష్టపోతున్నారు. గతంలో పెరిగిన మాత్రం జీతాలు కూడా పెరగడంలేదు. అనేక అలవెన్స్‌లు రద్దు చేస్తున్నారు. ఉన్న హక్కులు తీసివేస్తున్నారు. పాలకులు పర్మినెంట్, కాంట్రాక్ట్ కార్మికులు ఇద్దరిపైన దాడి చేస్తున్నారు. పర్మినెంట్ కార్మికులు గతంతో పోలిస్తే సంఖ్య రీత్యా బాగా తగ్గిపోతున్నారు. పర్మినెంట్ యూనియన్లు చొరవ తీసుకొని కాంట్రాక్ట్/ పర్మినెంటేతర కార్మికులను ఐక్యపరిచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి. విశాఖ స్టీల్‌లో గత 30 సంవత్సరాల నుంచి పర్మినెంట్ యూనియన్ సహాయంతో కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ విజయవంతంగా నడుస్తున్నది. దేశంలోని అన్ని స్టీల్‌ప్లాంట్ల కంటే హెచ్చు జీతాలు సాధించారు. కాంట్రాక్టర్ మారినా కార్మికులను తొలగించకుండా పని భద్రత అమలులో వుంది. కానీ నేడు కాంట్రాక్ట్ కార్మికులను తొలగించాలని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుంది. దీనికి వ్యతిరేకంగా భారీ పోరాటాలు సాగుతున్నాయి. మోడీ "నో పర్మినెంట్" విధానాలను ఓడించడానికి యావత్తు కార్మికులను ఐక్యం చేయడం ఒక్కటే మార్గం. ఈ కింది డిమాండ్లను సాధించుకోవడానికి దేశవ్యాప్తంగా బలమైన ఉద్యమం నడిచినప్పుడే కేంద్ర ప్రభుత్వం మెడలు వంచడం సాధ్యం. 1.శాశ్వత స్వభావం కలిగిన పనుల్లో పనిచేసే ట్రాన్స్‌పోర్టు, క్యాంటిన్, సెక్యూరిటీ, మెయిన్‌టెనెన్స్, ఆపరేషన్లలో పని చేసే కార్మికులందరూ పర్మినెంటే. వీరందరినీ చట్టప్రకారం పర్మినెంట్ చేయాలి. 2. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలి. 3. కాంట్రాక్టర్ మారినా కార్మికులను కొనసాగించాలి.4. చట్ట ప్రకారం ఇఎస్ఐ, ప్రావిడెంట్ ఫండ్, గ్రాట్యూటీ, బోనస్ లాంటి చట్టాలన్నింటిని అమలు చేయాలి.

# తిరుపతిలో అంతర్జాతీయ స్థాయిలో వ్యాపారాలు

**అభివృద్ధికి ప్రతి వ్యాపారవేత్త సహకరించాలి**

**బిఎన్ఐ ఆధ్వర్యంలో వ్యాపారవేత్తల సమ్మేళనంలో కెవిపి రమేష్**




చంద్రగిరి సెప్టెంబర్ 29 మనం న్యూస్ : పవిత్ర పుణ్యక్షేత్రం తిరుపతిలో అంతర్జాతీయ స్థాయిలో వ్యాపారాలు అభివృద్ధి చెందే అవకాశం ఉందని, ఇందుకోసం ప్రతి వ్యాపారవేత్త సహకరించాలని బిఎన్ఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కెవిపి రమేష్ అన్నారు. బిఎన్ఐ ఆధ్వర్యంలో అతిపెద్ద వ్యాపారవేత్తల సమ్మేళనం ఆదివారం తిరుపతి నగర పరిధిలోని ఆశా కన్వెన్షన్ సెంటర్ నందు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఎన్ఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కెవిపి రమేష్ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కెవిపి రమేష్ మాట్లాడుతూ తిరుపతిని గ్లోబల్ లెవెల్ బిజినెస్ సెంటర్ గా మార్చడానికి అవకాశాలు మెండుగా ఉన్నాయని కొనియాడారు. ఒకే వేదిక పైన ఇన్ని రంగాలకు చెందిన వ్యాపారవేత్తలు కలవడం గొప్ప అవకాశం అన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి సౌత్ ఇండియాలోని బెంగళూరు, చెన్నై హైదరాబాద్, వైజాగ్ నగరాల నుంచి 750 మంది విచ్చేసి వారి వారి వ్యాపారాల గురించి వివరించి, వ్యాపారాల అభివృద్ధి గురించి తెలుసుకున్నారు. వినియోగదారులకు నాణ్యమైన వస్తువులు అందజేసి, వ్యాపారవేత్తలు నష్టపోకుండా అందుబాటులో ఉన్న ధరలకు వస్తువులు విక్రయించాలని కెవిటి రమేష్ కోరారు. వ్యాపారాలు చేసి లక్షలు కోట్లు సంపాదించాలని దుర్బుద్ధితో వ్యాపార రంగంలో ఎవరు అడుగు పెట్టరాదని, వినియోదారుల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ సరసమైన ధరలకు వ్యాపారాలు చేయాలని ఆయన సూచించారు. భారతదేశ అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిచేందుకు వ్యాపారవేత్తలే కృషి చేయాలని కోరారు. భారతదేశంలో ఎన్నో వ్యాపారాలు ఉన్న ప్రజలు మాత్రం విదేశీ మోజులో పడి మన వ్యాపారాలను నిర్లక్ష్యం చేస్తున్నారని దీనిపైన విస్తృత ప్రచారం చేసి ఇండియా తయారు చేసే వస్తువులను కొనుగోలు చేసేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకోసం ప్రభుత్వాలు కూడా సహకరించాలని తెలిపారు. దేశంలో, రాష్ట్రాలలో ప్రభుత్వాలు భారతదేశంలో తయారు చేసే వస్తువులకు ప్రకటన ఖర్చులు తగ్గించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎన్ఐ కన్సల్టెన్సీ చైర్మన్ పార్థ, కో చైర్మన్ సాయికిరణ్, ఈడి సంతోష్, కార్యక్రమం నిర్వాహకులు వంశీకృష్ణ, బి ఎన్ ఐ సభ్యులు తిరుపతి పరిసర ప్రాంతంలోని వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.

**పుదీపట్ల జడ్పీ హైస్కూల్ 1990 .1991 వ సంవత్సరపు**

# 10వ తరగతి పూర్వపు విద్యార్థుల అపూర్వ కలయిక.



చౌడేపల్లి సెప్టెంబర్ 29 మనం న్యూస్: చౌడేపల్లి మండలం పంచాయతీ కేంద్రం పుదిపట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు సంబంధించిన 1990–91 పదవ తరగతి పూర్వపు విద్యార్థుల అపూర్వ కలయిక జరిగింది దాదాపు 35 ఏళ్ల తర్వాత కలసిన మిత్ర బృందం ఒకరినొకరు ఆ లింగనం చేసుకుని పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు తాము చదివిన పాఠశాల అభివృద్ధి కోసం కృషి చేసేందుకు ప్రణాళికలు వేసుకున్నారు విద్యాబుద్ధులు నేర్పించిన గురువులు వెంకటపతి చంద్రశేఖర్ లను సాలవాలతో పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు అరేయ్... ఒరేయ్ నుంచి ఉన్నత శిఖరాలను అధిరోహించినప్పటికీ చిన్ననాటి చిలిపిచేష్టాలను గుర్తుకు తెచ్చుకొని మరి ఒకరికొకరు ఆనందంగా గడిపారు సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో 1990 –91 పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు

# వాహనదారులకు అన్ని కాగితాలు కచ్చితంగా ఉండాలి

**కార్డెన్ తనిఖీల్లో 8 మోటార్ బైక్ వాహనములు పరిశీలన**



బుచ్చినాయుడు కండ్రిగ:– సెప్టెంబర్:– 29 మనం న్యూస్: వాహనములు కలిగిన రహదారులు లైసెన్సు, వాహనముకు సంబంధించిన అన్ని పత్రములు కచ్చితంగా ఉండాలని, రికార్డు సక్రమంగా లేని వాహనములను స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్సై విశ్వనాథ నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు . ఆదివారం మండల కేంద్రంలోని ఉదయం ఐదు గంటలకు ఈ బీ.సీ కాలనీలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కార్డెన్ తనిఖీల్లో భాగంగా వాహనాలు తనిఖీ చేయడం జరిగింది తనిఖీల్లో ఆ సమయంలో రికార్డు సక్రంగములేని 8 వాహనములను స్వాధీనం చేసుకుని స్థానిక పోలీస్ స్టేషన్కు తరలించడం జరిగింది. తరువాత వాహనదారులు రికార్డులను చూపించి వాహనాలు తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు తరచూ మోటర్ బైక్ వాహనములు దుండగులు దొంగతనాలు కు పాల్పడుతూ ఉండడం వలన వాహనాలు చోరిని అరికట్టేందుకు మండలంలోని గ్రామాలలో ఈ కార్డెన్ తనిఖీలు చేపడుతున్నామని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ఎమ్మెల్యే కోటంరెడ్డి సమక్షం లో పలు వురు టిడిపిలో చేరిక



నెల్లూరు, మనం న్యూస్: నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో 31వ డివిజన్, టైలర్స్ కాలనీకి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ముస్లిం మైనార్టీ కార్యదర్శి నాయబ్ రసూల్, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సమక్షంలో ఆదివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అందరం కలసి పనిచేద్దాం అందరికి ఆహ్వానం పలుకుతున్నా రండి అని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. నాకు ఓటు వేయనివారు, నాకువ్యతిరేకంగా చేసినవాళ్లకు కూడా మీకు ఏమైనా సమస్యలు ఉంటే మీరు స్వేచ్ఛగా రండి,నా చేతిలో ఉంటే చేసేదానికి మీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఎప్పుడూ సిద్ధంగా ఉంటాడు అని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు.పై కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి మన్నేపల్లి రఘు, టీడీపీ నాయకులు పల్నాటి మస్తాన్ నాయుడు,ఖాదర్ భాషా టి.వి.ఎస్. కమల్, రెహ్మత్, సతీష్, కమాలుద్దీన్, సత్తాజ్, మస్తాన్, ఖాజా, హనీఫ్, కరీమ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు

**ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి**




నెల్లూరు, మనం న్యూస్ వచ్చే నెల 3వ తేదీ నుంచి 12వ తేదీ వరకు శ్రీ ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శరన్నవరాత్రుల ఉత్సావాలు జరుగుతాయని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు.ఉత్సవ కమిటీ చైర్మన్ గా ఒట్టూరు సురేంద్ర యాదవ్. 19 మందితో ఉత్సవ కమిటీని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోండి అని ఎమ్మెల్యే అన్నారు.నెల్లూరు గ్రామదేవత శ్రీ ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో ఈ ఉత్సవాలు అద్భుతంగా, మహాద్భుతంగా జరగాలి. అమ్మవారి గుడిలోకి రాగానే ఆధ్యాత్మిక వాతావరణం కలగాలని అన్నా రు.

నెల్లూరు గ్రామదేవత శ్రీ ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శరన్నవరాత్రుల ఉత్సావాల ఏర్పాట్లపై ఆర్.డి.ఓ. వివిధ శాఖల అధికారులతో సన్నాహక సమావేశం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆదివారం నిర్వహించారు.

ఉత్సవ కమిటీని ఒక హోదాగా తీసుకోకుండా భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయండి అని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోండి అని ఉత్సవ కమిటీ సభ్యులకు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సూచించారు. నెల్లూరు గ్రామదేవత శ్రీ ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో ఈ ఉత్సవాలు అద్భుతంగా, మహాద్భుతంగా జరగాలని అమ్మవారిని కోరుకుంటున్నాను అని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు.